AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 152 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 11-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,





ఐదేళ్లు నేనే ముఖ్యమంత్రి.. ఆ విషయం డీకే శివకుమారే చెప్పారు: సిద్ధరామయ్య



వాళ్లను భర్తీ చేయడం ఏఐ వల్ల కూడా కాదు: బిల్ గేట్స్

## ఇసుక, మద్యం, మట్టి మాఫియాలతో సర్వనాశనం




- కొడాలి నాని, జోగి రమేశ్, వంశీల అవినీతిని బయటపెడతామని కొల్లు రవీంద్ర హెచ్చరిక
- ఏపీ లిక్కర్ స్కామ్‌పై తీవ్ర ఆరోపణలు ఇది ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం అని వ్యాఖ్య

మన పిల్లల్ని తీర్చిదిద్ది జ్ఞానాన్ని ఇచ్చే పుణ్యక్షేత్రాలు

పాఠశాలలు దేవాలయాలు.. మన పిల్లల్ని తీర్చిదిద్ది జ్ఞానాన్ని ఇచ్చే పుణ్యక్షేత్రాలు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

మీ పిల్లలకు చదువు చెప్పించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

విద్యార్థుల విషయంలో టీచర్లదే కాదు.. తల్లిదండ్రులది కూడా బాధ్యత ఉంటుందన్నారు.

ప్రభుత్వ బడుల్లో బాగా చదువు చెప్పరని ఒక అపోహ ఉందని అన్నారు.

## మీ పిల్లలను ఎక్కడ చదివించుకున్నా

# నాకు అభ్యంతరం లేదు.

“నేను అనుకునే లక్ష్యాన్ని నెరవేరుస్తా

పనుల్లో పడి పిల్లల్ని మర్చిపోతున్నాం.

గడిచిన ఐదేళ్లలో ఒక్క టీచర్‌ను కూడా నియమించలేదు.

పాఠశాలలు దేవాలయాలు.. మన పిల్లల్ని తీర్చిదిద్ది జ్ఞానాన్ని ఇచ్చే పుణ్యక్షేత్రాలు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో మెగా పీటీఎం మిగతా 2లో

విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించి వారిలో స్ఫూర్తిని నింపేలా కౌన్సెలింగ్ ఇచ్చారు. అలాగే మెరుగ్గా ఫలితాలు సాధించాలని సీఎం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



## మేం అప్పు చేస్తే తప్పు.. మీరు అప్పులు చేస్తే ఒప్పా?.




- చంద్రబాబు.. కేంద్రంలో భాగస్వామిగా ఉండి కూడా రాజధానిని ఎందుకు అభివృద్ధి చేయడం లేదని ప్రశ్నించారు మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి.
- అమరావతిని అభివృద్ధి చేయలేక వైఎస్సార్‌సీపీపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మినహాయింపుల్లేవ్.. భారత్ కూడా 10 శాతం కట్టాల్సిందే

బ్రిక్స్ కూటమికి డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరిక

సభ్య దేశాలపై 10 శాతం అదనపు సుంకం విధిస్తామని స్పష్టీకరణ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ సభ్యదేశంగా ఉన్న బ్రిక్స్ కూటమిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా 2లో

## డొనాల్డ్ ట్రంప్ ఫ్లోరిడా నివాసం సురక్షితం కాదు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టార్గెట్‌గా ఇరాన్ సంచలన వ్యాఖ్యలు చేసింది.



టెహ్రాన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టార్గెట్‌గా ఇరాన్ సంచలన వ్యాఖ్యలు చేసింది. డొనాల్డ్ ట్రంప్ ఫ్లోరిడా నివాసం సురక్షితం కాదని.. అధ్యక్షుడు సన్‌బాత్ చేస్తున్న సమయంలో ఒక డ్రోన్ ట్రంప్‌ను ఢీకొట్టవచ్చని హెచ్చరించారు. మిగతా 2లో

## మాసబ్ చెరువు నాలాను ఒక నమూనాగా తీర్చిదిద్దుతాం



- మాసంచెరువు - దిలావరాన్ - పెద్దఅంబర్పేట చెరువులను అనుసంధానం చేసే నాలాను ఒక మోడల్ గా తీర్చిదిద్దుతామని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ చెప్పారు.
- మొత్తం 7.50 కిలోమీటర్ల విస్తరించి ఉన్న ఈ నాలా పొడుగున చాలా అభివృద్ధి చెందాల్సిన పరిస్థితుల్లో..ఇప్పుడు తగిన వెడల్పుతో నాలాను నిర్మిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవని అన్నారు.
- రెవెన్యూ, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ ఇలా సంబంధిత శాఖలన్నిటితో సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని అన్నారు.

మాసంచెరువు - దిలావరాన్ - పెద్దఅంబర్పేట చెరువులను అనుసంధానం చేసే నాలాను ఒక మోడల్ గా తీర్చిదిద్దుతామని హైడ్రా కమిషనర్ మిగతా 2లో

కృష్ణా, గోదావరి జలాలపై చర్చిద్దాం.. న్యాయ, నీటిపారుదల నిపుణులనూ పిలుద్దాం

మాజీ సీఎం కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్

రైతులకు కేసీఆర్ మరణ శాసనం రాశారని ఫైర్.. క్లబ్బులు, పబ్బులకు తనను పిలవద్దని కేటీఆర్‌కు సూచన

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా మాట్లాడిన సీఎం

కేసీఆర్ ఒప్పుకుంటే ఫామ్‌హౌజ్‌లోనే మాక్ అసెంబ్లీ

మాజీ సీఎం కేసీఆర్ సుదీర్ఘ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని ఆయన ఏ తారీఖు ఇచ్చినా శాసనసభ, మండలి సమావేశాలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

‘కృష్ణా, గోదావరి జలాలకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో, ఆ తర్వాత తొమ్మిదిన్నరేళ్లలో మీరు, ఏడాదిన్నరలో మేము తీసుకున్న నిర్ణయాలపై చర్చిద్దాం..’ అని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

న్యాయ, సాగునీటి రంగ నిపుణులను పిలిపించి వారి అభిప్రాయాన్ని కూడా ప్రజలకు వినిపిద్దామని అన్నారు.

‘ఏ చిన్న గందరగోళం ఏర్పడకుండా, ఎవరి గౌరవానికి భంగం కలిగించకుండా చట్ట పరిధిలో సభ నిర్వహించే బాధ్యత నాది

## లేదంటే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో

# మాక్ అసెంబ్లీ పెడదాం

మీరు ఎప్పుడంటే అప్పుడే.. కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్

అసెంబ్లీ, మండలి సమావేశాలు ఏర్పాటు చేస్తాం

అక్కడికి మా మంత్రులను పంపిస్తా..పిలిస్తే నేనూ వస్తా

వీధి భాగోతాలు మంచివి కావు..

కేసీఆర్ ఏపీకి అన్ని రకాలుగా సహకరించారు



‘కృష్ణా జలాల్లో ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలను 2015, 2020లో కేసీఆర్ మంజూరు చేసి వచ్చిండు. సముద్రంలో కలుస్తున్న 3 వేల టీఎంసీలను కృష్ణా బేసిన్‌కు అక్కడి నుంచి పెన్నా బేసిన్‌కు తీసుకెళ్లండని ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి సలహాలిచ్చిండు. ఏపీకి అన్ని రకాలుగా సహకరించిండు. రాయలసీమను రత్నాల సీమ చేస్తానని ప్రకటించిండు

మాజీ సీఎం కేసీఆర్ సుదీర్ఘ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని ఆయన ఏ తారీఖు ఇచ్చినా శాసనసభ, మండలి సమావేశాలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ‘కృష్ణా, గోదావరి జలాలకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో, ఆ తర్వాత తొమ్మిదిన్నరేళ్లలో మీరు, ఏడాదిన్నరలో మేము తీసుకున్న నిర్ణయాలపై చర్చిద్దాం..’ అని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మిగతా 2లో

## డీఎంఎఫ్‌ను మిషన్ మోడ్‌లో

# ముందుకు తీసుకెళ్లండి

మైనింగ్ ప్రాంతాల్లోని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపండి

యాస్పిరేషనల్ జిల్లాల కలెక్టర్ల వద్ద రూ.32 వేల కోట్ల నిధులు

డీఎంఎఫ్ వర్క్‌షాపలో కిషన్ రెడ్డి




డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్(డీఎంఎఫ)ను ఆయా జిల్లాల కలెక్టర్లు మిషన్ మోడ్‌లో ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. యాస్పిరేషనల్ జిల్లాల అభివృద్ధి కోసం కలెక్టర్ల వద్ద రూ.32 వేల కోట్లున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని మైనింగ్ ప్రాంతాల్లోని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. బుధవారం ఢిల్లీలో జరిగిన డీఎంఎఫ్ వర్క్‌షాపలో కిషన్ రెడ్డి మాట్లాడారు. దేశవ్యాప్తంగా 646 డీఎంఎఫలుండగా.. వాటిలో సుమారు మిగతా 2లో

## ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు.




- కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వైకాపా నేత ప్రసన్నకుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు
- ప్రసన్నకుమార్ తీరుపై కేంద్రమంత్రి, ఎంపీ పురందేశ్వరి తీవ్ర ఆగ్రహం
- ఆ వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని విమర్శ

## చంద్రబాబు ఎప్పుడైనా అమ్మ ఒడి గురించి ఆలోచించారా?

చంద్రబాబు నాయుడు గ్యారెంటీకి పవన్ కళ్యాణ్ ష్యూరిటీ

చంద్రబాబు మోసాలను ఎండగడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో కార్యక్రమం విజయవాడలో జరిగింది.

మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆధ్వర్యంలో జరిగిన “బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ” సమావేశంలో పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొని ప్రసంగించారు.




విజయవాడ: చంద్రబాబు మోసాలను ఎండగడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో కార్యక్రమం విజయవాడలో జరిగింది. మిగతా 2లో

## తోతాపురి మామిడి రైతుల సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించింది

ఇది క్రిమినల్ మైండ్‌తో చేసే పని”

ఐదారు జిల్లాల నుంచి జనాలను తరలించడం ఎందుకని ప్రశ్న

పథకం ప్రకారమే రోడ్లపై మామాడి పండ్లు పోశారని విమర్శ

వైసీపీ అధినేత జగన్ చేపడుతున్న పర్యటనలపై రాష్ట్ర



వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మిగతా 2లో

## మినహాయింపుల్లేవ్..
## భారత్ కూడా 10 శాతం కట్టాల్సిందే

బ్రిక్స్ దేశాలు అమెరికా డాలర్‌ను బలహీనప రిచేందుకు ప్రయత్నిస్తు న్నాయని ఆరోపిస్తూ, ఆ కూటమిలోని దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 10 శాతం అదనపు సుంకం విధిస్తామని గట్టిగా హెచ్చరి ంచారు. జరిగిన కేబినెట్ సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "బ్రిక్స్ కూటమి మమ్మల్ని దెబ్బతీ యడానికే ఏర్పడింది. మా డాలర్ విలువను తగ్గించేందుకు వారు పనిచేస్తున్నారు. అందుకే వారు కచ్చితంగా 10 శాతం సుంకం చెల్లించాల్సి ఉంటుంది. డాలరే రాజు. దానిని అలాగే ఉంచుతాం. ఎవరైనా సవాలు చేయాలనుకుంటే చేయొచ్చు. కానీ దాని కోసం వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని ట్రంప్ హెచ్చరిక చేశారు.భారత్‌తో వాణిజ్య ఒప్పందం చర్చలు తుది దశలో ఉన్నప్పటికీ, బ్రిక్స్ సభ్యదేశంగా ఉన్నందున భారత్‌కు ఎలాంటి మినహాయింపులు ఉండవని ట్రంప్ తేల్చిచెప్పారు. ఆగస్టు 1 నుంచి ఈ కొత్త టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని, ఈ గడువు విషయంలో ఎలాంటి మార్పు ఉండదని ఆయన ప్రకటించారు. అయితే, ఇతర దేశాలు సరైన ప్రతిపాదనలతో సంప్రదింపులకు వస్తే చర్చలకు సిద్ధంగా ఉన్నామన్నారు. గడువుపై కట్టుబడి ఉన్నప్పటికీ చర్చలకు అవకాశం ఉందని పరోక్షంగా సూచించారు.బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాతో పాటు మొత్తం 11 దేశాలు బ్రిక్స్ కూటమిలో ఉన్నాయి. ప్రపంచ జీడీపీలో 40 శాతం వాటా, ప్రపంచ జనాభాలో దాదాపు సగం ఈ దేశాల్లోనే ఉంది. గత అధ్యక్షులు సరిగ్గా వ్యవహరించకపోవడం వల్లే అమెరికా నష్టపోయిందని, తన హయాంలో ఆ పరిస్థితిని పునరావృతం కానివ్వనని ట్రంప్ వ్యాఖ్యానించారు.

## డొనాల్డ్ ట్రంప్ ఫ్లోరిడా నివాసం సురక్షితం కాదు

దీంతో, ఇరాన్ వ్యాఖ్యలపై చర్చ మొదలైంది. మరోవైపు.. ఇరాన్ వ్యాఖ్యలకు ట్రంప్ సెటైరికల్ కౌంటరివ్వడం గమనార్హం.ఇటీవల ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇదే సమయంలో ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా సైన్యం కూడా పెద్దఎత్తున దాడులు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి. ఈ నేపథ్యంలో తమపై దాడులకు ట్రంప్, అమెరికా మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ హెచ్చరించారు. ఇక, తాజాగా ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సలహాదారు జావద్ లారిజాని తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఇకపై ఆయన ఫ్లోరిడా నివాసం కూడా సురక్షితం కాదు. మార్-ఎ-లాగో రిసార్ట్‌లో అధ్యక్షుడు సన్‌బాత్ చేస్తున్న సమయంలో ఒక డ్రోన్ ఆయన్ను ఢీకొట్టవచ్చని హెచ్చరించారు. ఇది చాలా సులభమైన పని అని వ్యాఖ్యానించారు. 2020లో ఇరానియన్ టాప్ జనరల్ ఖాసిం సులేమానీ హత్యలో ట్రంప్ పాత్ర ఉందని ఆరోపిస్తూ ఆయన ఈ హెచ్చరికలు చేశారు. స్థానిక మీడియాలో ఆయన వ్యాఖ్యలు ప్రసారమయ్యాయి. దీంతో, ఆయన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

## మాసబ్ చెరువు నాలాను ఒక నమూనాగా తీర్చిదిద్దుతాం

ఏవీ.రంగనాథ్ చెప్పారు. మొత్తం 7.50 కిలోమీటర్ల విస్తరించి ఉన్న ఈ నాలా పొడుగున చాలా అభివృద్ధి చెందాల్సిన పరిస్థితుల్లో..ఇప్పుడు తగిన వెడల్పుతో నాలాను నిర్మిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవని అన్నారు. రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ, ఇరిగేషన్ ఇలా సంబంధిత శాఖలన్నిటితో సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని అన్నారు. మాసబ్ చెరువు - దిలావరా?న్ చెరువుల మధ్య నాలా సరిగా లేక అనేక కాలనీలు నీట మునుగుతున్నాయనే పిర్యాదుల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం ఎంఎల్ఏ మల్ రెడ్డి రంగారెడ్డితో కలసి పలు ప్రాంతాలను బుధవారం కమిషనర్ పరిశీలించారు. మాసబ్ చెరువు - దిలావరా?న్ చెరువుల మధ్య జాలికుంట పరిసరాల్లో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కమిషనర్ చూసారు. జాలికుంటలో కట్టడం వల్ల సెల్లార్లోకి నీళ్లు చేరడంతో ఆగిపోయిన నిర్మాణాలను పరిశీలించారు.

## ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు.

మహిళలను అవమానించడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందని మండిపాటు ప్రసన్నకుమార్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించి వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళలను కించపరిచేలా మాట్లాడటం వైకాపా నాయకులకు ఒక అలవాటుగా మారిపోయిందని పురందేశ్వరి విమర్శించారు. ఒక మహిళా శాసనసభ్యురాలిపై ఇంతటి అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని అన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా, వ్యక్తిగత దూషణలకు, ముఖ్యంగా మహిళల గౌరవానికి భంగం కలిగించే మాటలకు తావులేదని పురందేశ్వరి స్పష్టం చేశారు. వైసీపీ నాయకత్వం ఇలాంటి నేతలపై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

## కొడాలి నాని, జోగి రమేశ్, వంశీ తప్పించుకోలేరు

గత ప్రభుత్వంలో కృష్ణా జిల్లాను సర్వనాశనం చేసి, వేల కోట్ల అవినీతికి పాల్పడ్డ మాజీ మంత్రులు కొడాలి నాని, జోగి రమేశ్, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారి అవినీతి బాగోతాలను త్వరలోనే ఆధారాలతో సహా బయటపెట్టి, దోచుకున్న సొమ్మంతా కక్కిస్తామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం ప్రపంచంలోనే అతిపెద్ద స్కామ్ అని, దాని పుట్టను కదిపితే అందరి బండారం బయటపడుతుందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.కృష్ణా జిల్లా నాగాయలంక మండలం సోర్లగోంది గ్రామంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.

## బాబు.. 2,45,000 కోట్ల బడ్జెట్ ఏమైంది..
## అప్పులపై అడిగితే దేశద్రోహులమా?

హైదరాబాద్: చంద్రబాబు.. కేంద్రంలో భాగస్వామిగా ఉండి కూడా రాజధానిని ఎందుకు అభివృద్ధి చేయడం లేదని ప్రశ్నించారు మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి. అమరావతిని అభివృద్ధి చేయలేక వైఎస్సార్‌సీపీపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి తెచ్చిన అప్పులు ఎక్కడికి పోతున్నాయని ప్రశ్నల వర్షం కురిపించారు.మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎందుకు అప్పులు చేస్తున్నారని అడిగతే మేము దేశద్రోహులమా?. మీ అసమర్ధతను కప్పి పుచ్చుకోవడానికి మాపై బురద చల్లడం ఎందుకు?. అమరావతిని అభివృద్ధి చేయలేక మాపై విమర్శలు చేస్తున్నారు. మేం అప్పు చేస్తే తప్పు.. మీరు అప్పులు చేస్తే ఒప్పా?. రాష్ట్రానికి తెచ్చిన అప్పులు ఎక్కడికి పోతున్నాయి.

## వాళ్లను భర్తీ చేయడం ఏఐ వల్ల కూడా కాదు: బిల్ గేట్స్

కృత్రిమ మేధ (ఏఐ) రాకతో ఉద్యోగ భద్రతపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రోగ్రామింగ్ ఉద్యోగాలకు వచ్చే వందేళ్ల వరకు ఏఐ నుంచి ఎలాంటి ముప్పు ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కృత్రిమ మేధ అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదని, కేవలం ఒక సహాయకారిగా మాత్రమే పనిచేస్తుందని అభిప్రాయపడ్డారు.బిల్ గేట్స్ మాట్లాడుతూ, "ప్రోగ్రామింగ్‌లో డీబగ్గింగ్ వంటి కొన్ని బోరింగ్ పనుల్లో ఏఐ మనకు సాయం చేస్తుంది. అంతేగానీ, మన స్థానాన్ని పూర్తిగా భర్తీ చేయదు. క్లిష్టమైన సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలు కనుగొనడమే ప్రోగ్రామింగ్‌లో అసలైన సవాలు. యంత్రాలు దానిని చేయలేవు. కోడింగ్‌కు విచక్షణ, ఊహాత్మక ఆలోచనా ధోరణి, పరిస్థితులకు తగ్గట్లు సర్దుబాటు కావడం వంటి లక్షణాలు అవసరం. ఈ సామర్థ్యాలు ఏఐలో లోపించాయి" అని వివరించారు. కోడింగ్ రాయడం అంటే కేవలం టైప్ చేయడం కాదని, దాని వెనుక లోతైన ఆలోచన, మానవ మేధస్సు ఉంటాయని ఆయన తెలిపారు.

## ఐదేళ్లు నేనే ముఖ్యమంత్రి..
## ఆ విషయం డీకే శివకుమారే చెప్పారు: సిద్ధరామయ్య

కర్ణాటక ముఖ్యమంత్రి పదవి మార్పుపై కొంతకాలంగా కొనసాగుతున్న ఊహాగానాలకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఒక్క ప్రకటనతో తెరదించారు. రాష్ట్రానికి ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి పదవిని అప్పగించేందుకు తనను రాజీనామా చేయమని అధిష్ఠానం కోరినట్లు వస్తున్న వార్తలను ఆయన ఖండించారు.ఒక జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిద్ధరామయ్య మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి పదవిలో పూర్తి ఐదేళ్లు నేనే ఉంటాను. ఈ విషయాన్ని జులై 2వ తేదీన డీకే శివకుమార్ సమక్షంలోనే స్పష్టం చేశాను. ఆయన కూడా ముఖ్యమంత్రి పదవికి పోటీదారుడే, అందులో తప్పేమీ లేదు. అయితే 'ప్రస్తుతం కుర్చీ ఖాళీగా లేదు' అని ఆయనే అన్నారు కదా" అని సిద్ధరామయ్య గుర్తు చేశారు. డీకే శివకుమార్‌కు మద్దతు ఇచ్చే కొంతమంది ఎమ్మెల్యేలు ఉన్నారని ఆయన అంగీకరించారు.రెండున్నరేళ్ల తర్వాత ముఖ్యమంత్రి మార్పు ఉంటుందనే అంశంపై అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, తమకు ఎటువంటి సూచనలు ఇవ్వలేదని ఆయన అన్నారు. అదే సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ఆయన స్పందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పటిష్ఠంగానే ఉందని, నిధుల కొరత లేదని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను, ముఖ్యంగా ఈడీని కాంగ్రెస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు.

# లేదంటే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మాక్ అసెంబ్లీ పెడదాం

న్యాయ, సాగునీటి రంగ నిపుణులను పిలిపించి వారి అభిప్రాయాన్ని కూడా ప్రజలకు వినిపిద్దామని అన్నారు. 'ఏ చిన్న గందరగోళం ఏర్పడకుండా, ఎవరి గౌరవానికి భంగం కలిగించకుండా చట్ట పరిధిలో సభ నిర్వహించే బాధ్యత నాది. ఆరోగ్యం సహకరించక కేసీఆర్ రాకపోతే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు మా మంత్రుల బృందాన్ని పంపిస్తా. తారీఖు చెప్తే మా వాళ్లు మొత్తం సెటప్ తీసుకుని వస్తారు. అక్కడే మాక్ అసెంబ్లీ నిర్వహించి చర్చ పెడదాం. కోదండరాం అందులో కూర్చోవాలి. కేసీఆర్ పిలిస్తే నేనూ వస్తా..' అని సీఎం సవాల్ విసిరారు. మేడిగడ్డ బరాజ్‌కు సంబంధించి తప్పుడు నిర్ణయాలు, ఏపీ కృష్ణా జలాల అక్రమ తరలింపు అంశాలపై బుధవారం ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా ఆయన మాట్లాడారు.

చట్ట సభల్లో చర్చిద్దాం..లేదంటే ఫామ్‌హౌస్‌కు వస్తా

'చట్టసభల్లో కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ ఏ తారీఖున వస్తారో చెబుతూ స్పీకర్‌కు లేఖ రాయమన్నాం. అంతేకానీ సవాలు విసరలేదు. ఆయన (కేటీఆర్) సడన్‌గా బయలుదేరిండు. పేరు ప్రస్తావిస్తే నా స్థాయి తగ్గుతుంది. పొద్దటి పూట క్లబ్బుల్లో, రాత్రిపూట పబ్బుల్లో చర్చజేద్దామని ఉబలాటపడుతున్నడు. వీధుల్లో, క్లబ్బుల్లో, పబ్బుల్లో కాకుండా మనం చట్టసభల్లో చర్చిద్దాం. క్లబ్బులు, పబ్బులకు, ఆ కల్చర్‌కు నేను చదువుకునే రోజుల నుంచే దూరం. నన్ను వాటికి పిలవద్దు. అయితే అసెంబ్లీకి, లేకుంటే మండలికి, లేకపోతే ఎర్రవల్లి ఫార్మ్‌హౌస్‌కి వస్తా..' అని రేవంత్ అన్నారు.

వీధి భాగోతాలు మంచివి కావు..

'ప్రదాన ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలి. ప్రజలకు ఉపయోగపడాలని అని నేను అంటుంటే ఆయన ఎందుకూ పనికి రాడు..ఆయనతో ఏం పని అని ఆయన కొడుకు (కేటీఆర్) అంటాడు. నేపాల్‌లో రాజ్యం రాలేదని డిన్నర్‌కి పిలిపించి (యువరాజు)16 మందిని ఏకే 47తో పటపటా కాల్చిండు. అందరూ పోయాక వాడొకడే మిగిలి నేపాల్‌కు రాజైండు. కుటుంబంలో సమస్యలుంటే కుటుంబ పెద్దలు, కుల పెద్దలతో కూర్చొని పంచాయతీ తేల్చుకోవాలి. తమ్ముడు చెల్లెలకు, బావబామ్మర్దికి పంచాయతీలు ఉంటాయి. కానీ ఈ వీధి భాగోతాలు మంచివి కావు..' అని సీఎం వ్యాఖ్యానించారు.

కేసీఆర్ ఏపీకి అన్ని రకాలుగా సహకరించారు

'కృష్ణా జలాల్లో ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలను 2015, 2020లో కేసీఆర్ మంజూరు చేసి వచ్చిండు. సముద్రంలో కలుస్తున్న 3 వేల టీఎంసీలను కృష్ణా బేసిన్‌కు అక్కడి నుంచి పెన్నా బేసిన్‌కు తీసుకెళ్లండని ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి సలహాలిచ్చిండు. ఏపీకి అన్ని రకాలుగా సహకరించిండు. రాయలసీమను రత్నాల సీమ చేస్తానని ప్రకటించిండు.కృష్ణా బేసిన్‌లోని రైతులకు శాశ్వత మరణ శాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదు. హైదరాబాద్‌లో ఏపీ, ఇతర రాష్ట్రాల ప్రజలు 20 శాతం ఉన్న నేపథ్యంలో ఉమ్మడి రాష్ట్ర కోటా నుంచి నగర అవసరాలను వేరు చేసి మిగిలిన జలాలను పంపకాలు చేద్దాం అని ఆనాడు కేసీఆర్ అని ఉంటే పరిస్థితి మరోలా ఉండేది..' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

కృష్ణా జలాల దోపిడీకి అవకాశం కల్పించారు

'జూరాల ప్రాజెక్టు నుంచి రోజుకు 2 టీఎంసీల తరలింపు కోసం పాలమూరు%-%రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణానికి సర్వేలు జరపాలని 2011లో కిరణ్‌కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు జీవో ఇచ్చారు. అయితే కేసీఆర్ సోర్సు(నీటిని తీసుకునే ప్రదేశం)ను జూరాల నుంచి శ్రీశైలంకు మార్చడంతో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగింది. తుంగభద్ర, కృష్ణా, భీమా నదుల నుంచి తెలంగాణలోని గద్వాల, ఆలంపూర్‌లో ముందుగా కృష్ణా జలాలు ప్రవేశిస్తాయి. ఆ నీళ్లను అక్కడే ఒడిసి పట్టుకుని తెచ్చుకుని ఉంటే.. ఈ రోజు శ్రీశైలం బ్యాక్‌వాటర్ వద్ద ఏపీకి మనం పైనుంచి వదిలితేనే నీళ్లు దొరుకుతుండే. పోతిరెడ్డిపాడు, రాయలసీమ, మల్యాల, ముచ్చుమర్రి లిఫ్టుల ద్వారా నీళ్లు తరలించుకుపోవడానికి ఏపీకి అవకాశం ఉండేది కాదు. కిందికి పోయాక పట్టుకోవాలనే నిర్ణయంతో పూర్తిగా రాయలసీమ ప్రాంతానికి నీళ్లు తరలిపోతున్నాయి. అక్కడి నుంచి అక్కడే దారిదోపిడీ చేసే అవకాశాన్ని ఏపీకి కేసీఆర్ కల్పించాడు..' అని ముఖ్యమంత్రి ఆరోపించారు.

సీమాంధ్ర పాలకుల కంటే వెయ్యి రెట్లు ఎక్కువ ద్రోహం

'శ్రీశైలం నుంచి ఏపీ పెద్ద మొత్తంలో నీళ్లు తీసుకుంటుండడంతో శ్రీశైలం, సాగర్, పులిచింతలలో విద్యుదుత్పత్తి అవకాశాన్ని తెలంగాణ కోల్పోయి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. 'పాలమూరు' ప్రాజెక్టు సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి టీఎంసీకి తగ్గించి కేసీఆర్ మరో అన్యాయం చేశారు. శ్రీశైలం నుంచి నీటి తరలింపు సామర్థ్యాన్ని ఏపీ రోజుకు 4 టీఎంసీల నుంచి 10 టీఎంసీలకు పెంచుకోగా, కేసీఆర్ మాత్రం తెలంగాణ సామర్థ్యాన్ని తగ్గించారు. కృష్ణా జలాల్లో కేసీఆర్ చేసిన ద్రోహం ఉమ్మడి రాష్ట్రంలో సీమాంధ్ర పాలకులు చేసిన అన్యాయం కంటే వెయ్యి రెట్లు ఎక్కువ.

కేసీఆర్‌ను వంద కొరడా దెబ్బలు కొట్టాలి

సీమాంధ్ర పాలకులను ఒక కొరడా దెబ్బ కొట్టాల్సి వస్తే కేసీఆర్‌ను వంద కొరడా దెబ్బలు కొట్టాల్సిందే. బేసిన్లు లేవు..భేషజాలు లేవని చెప్పే అధికారం కేసీఆర్‌కు ఎవరు ఇచ్చారు? ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టు పేరును కాళేశ్వరంగా మార్చి రంగారెడ్డి జిల్లాలోని ఆయకట్టును పూర్తిగా, నల్లగొండ జిల్లాలోని 4 లక్షల ఆయకట్టును కేసీఆర్ తొలగించిండు. కృష్ణా బేసిన్‌లోని రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను తరలిస్తే కృష్ణా ట్రిబ్యునల్‌లో నీటి కేటాయింపుల సమస్య వస్తది అని సమర్థించుకుండు. ప్రాజెక్టుల నిర్మాణంతో ఉమ్మడి రాష్ట్రంలో 54 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే ఎకరాకు రూ.93 వేలు ఖర్చు కాగా, కేసీఆర్ ధనదాహంతో 15 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చి ఎకరాకు రూ.11 లక్షలు ఖర్చు పెట్టిండు..' అని రేవంత్ ధ్వజమెత్తారు.

ఏపీ సీఎంకు అభ్యంతరం ఎందుకు?

'బనకచర్లతో వరద జలాలే తీసుకెళ్తామంటున్న ఏపీ సీఎంకు, మా నల్లగొండకు వరద, నికర జలాలు తీసుకెళ్తే అభ్యంతరం ఏమిటి? మా ప్రాజెక్టులన్నీ కట్టుకుంటే వరద ఉందా? లేదా? అనేది తేలుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టు కూలింది కాబట్టి కింద మీకు వరద కనిపించవచ్చు..' అని ఏపీ సీఎం చంద్రబాబును ఉద్దేశించి సీఎం వ్యాఖ్యానించారు. కాగా మంత్రి శ్రీధర్‌బాబుకు మాజీమంత్రి హరీశ్‌రావు ఫోన్ చేసి ప్రజాభవన్‌లో సమావేశాల నిర్వహణపై అభ్యంతరం తెలపడంపై రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది గడీ కాదని అన్నారు.

# తల్లితండ్రుల తర్వాతి స్థానం గురువులదే

2.0 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ పిల్లలకు చదువు చెప్పించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. విద్యార్థుల విషయంలో టీచర్లదే కాదు.. తల్లిదండ్రులది కూడా బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వ బడుల్లో బాగా చదువు చెప్పరని ఒక అపోహ ఉందని అన్నారు. మీ పిల్లలను ఎక్కడ చదివించుకున్నా నాకు అభ్యంతరం లేదు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామన్నారు. మెగా పేరెంట్స్?మీటింగ్?తో గిన్నిస్?రికార్డు నెలకొల్పామన్నారు.విద్యార్థుల హాజరును తల్లిదండ్రులు తెలుసుకునేందుకు కొత్తగా యాప్ ?తెచ్చామని.. పిల్లలు స్కూలు డుమ్మా కొడితే వెంటనే తెలిసిపోతుందని అన్నారు. పిల్లలకు మంచి యూనీఫాం ఇచ్చాం.. మంచి పుస్తకాలు ఇచ్చామని తెలిపారు. కొత్తచెరువుకు వస్తే మళ్లీ చదువుకోవాలని పిస్తుందన్నారు. పిల్లలకు ఇచ్చే పుస్తకాలు, బ్యాగులపై కూడా గత పాలకులు బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. నేను అనుకునే లక్ష్యాన్ని నెరవేరుస్తాననే ధైర్యం ఇక్కడ వచ్చిందన్నారు. పేరెంట్స్? కమిటీ ఏర్పాటు చేయాలని 1998లో అనుకున్నానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని పైకొచ్చిన వారు ఆ స్కూళ్లకు ఎంతో కొంత చేయూత నివ్వాలని కోరారు. విద్యావ్యవస్థను అద్భుతంగా నిర్వహిస్తున్న మంత్రి లోకేశ్?కు అభినందనలు తెలిపారు. గడచిన ఐదేళ్లలో ఒక టీచర్?ను కూడా నియమించలేదన్నారు. టీచర్లు లేకుండా విద్యా సంస్కరణలు ఎలా తెచ్చారో జగన్? చెప్పాలన్నారు. ఆంగ్ల మాధ్యమం పెట్టామంటూ లేనిపోని సమస్యలు తీసుకొచ్చారని ఆరోపించారు. టీచర్లను తాము గౌరవంగా చూస్తాం.. కొత్త సంస్కరణలను తీసుకు వస్తామని అన్నారు. ఇప్పటికే 12 డీఎస్సీలు పెట్టి లక్షా 66 వేల మందికి టీచర్?ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. ఇటీవలే ఇంకో డీఎస్సీ వేసి 16,347 పోస్టులు భర్తీ చేస్తున్నామని ప్రకటించారు.ఏపీలోని శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్త చెరువులో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ 'మెగా పేరెంట్-టీచర్' ప్రోగ్రాంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. జడ్పీ పాఠశాలలోని పదో తరగతి, 8వ తరగతి విద్యార్థులకు చెందిన తరగతి గదిని పరిశీలించిన సీఎం చంద్రబాబు వారితో మాట్లాడారు. ఈ క్రమంలో విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించి వారిలో స్ఫూర్తిని నింపేలా కౌన్సెలింగ్ ఇచ్చారు. అలాగే మెరుగ్గా ఫలితాలు సాధించాలని సీఎం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాసేపు ఉపాధ్యాయుడిగా మారిన సీఎం చంద్రబాబు, సోషల్ సైన్స్ పాఠాన్ని 8వ తరగతి విద్యార్థులకు బోధించారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు చెప్పిన పాఠాన్ని ఒక విద్యార్థిలా శ్రద్ధగా మంత్రి నారా లోకేష్ విన్నారు. ఆ పాఠశాలలోని విద్యార్థులు సైతం ఆసక్తిగా, శ్రద్ధగా పాఠాన్ని విన్నారు.పాఠశాలలు పవిత్ర దేవాలయాలు.. మన పిల్లల్ని తీర్చిదిద్ది జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల (మెగా పీటీఎం-2.0) సమావేశానికి సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "నేను అనుకునే లక్ష్యాన్ని నెరవేరుస్తాననే ధైర్యం కొత్తచెరువులో ఇచ్చారు. పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని 1998లో అనుకున్నా. చదువుకుని పైకి వచ్చిన వారు స్కూళ్లకు ఎంతోకొంత చేయూత ఇవ్వాలి. విద్యావ్యవస్థను అద్భుతంగా నిర్వహిస్తున్న మంత్రి లోకేశ్‌కు అభినందనలు. ఎవరినైనా మర్చిపోతాం కానీ, టీచర్లను మరచిపోలేం. తల్లి, తండ్రి తర్వాత స్థానం గురువుది. పనుల్లో పడి పిల్లల్ని మర్చిపోతున్నాం. లోకేశ్ చదువుకునే రోజుల్లో ఎప్పుడూ పేరెంట్స్ మీటింగ్‌కు వెళ్లలేకపోయా. పిల్లలకు సంబంధించిన ప్రతి విషయంలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలి.విద్యార్థుల విషయంలో టీచర్లకే కాదు.. తల్లిదండ్రులకు కూడా బాధ్యత ఉటుంది. నేను మహిళా పక్షపాతిని.. ఏ పని చేసినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేస్తాను. ఆడపిల్లల్ని చదివిస్తే ఏం వస్తుందని గతంలో అనుకునేవారు. మగ పిల్లల కంటే ఆడపిల్లలు తక్కువ కాదు. మగ, ఆడ బిడ్డలను సమానంగా చూసుకోవాలి. అందుకే ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చాం. మీ పిల్లలని ఎక్కడ చదివించుకున్నా నాకు అభ్యంతరం లేదు. మీ పిల్లల చదువు బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రభుత్వ బడుల్లో బాగా చదువు చెప్పరని ఒక అపోహ. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నాం. మెగా పేరెంట్స్ మీటింగ్‌తో గిన్నిస్ రికార్డు నెలకొల్పాం. విద్యార్థుల హాజరును తల్లిదండ్రులు తెలుసుకునేందుకు కొత్తగా యాప్ తెచ్చాం. పిల్లలు స్కూల్‌కు డుమ్మా కొడితే తల్లిదండ్రులకు వెంటనే తెలిసిపోతుంది. పిల్లలకు మంచి యూనిఫాం, పుస్తకాలు ఇచ్చాం. గడిచిన ఐదేళ్లలో ఒక్క టీచర్‌ను కూడా నియమించలేదు. టీచర్లు లేకుండా విద్యాసంస్కరణలు ఎలా తెచ్చారో జగనే చెప్పాలి. ఆంగ్ల మాధ్యమం పెట్టామంటూ లేనిపోని అపోహలు తీసుకొచ్చారు. టీచర్లను గౌరవప్రదంగా చూస్తాం..కొత్త సంస్కరణలు తీసుకొస్తాం" అని సీఎం అన్నారు.కొరడా దెబ్బలు కొట్టాలె. గోదావరి, కృష్ణా నదుల్లో తెలంగాణ వాటాను ఆంధ్రాకు అప్పజెప్పిన కాంగ్రెస్ నాయకులను కొరడా దెబ్బలు కొట్టాలె. కృష్ణా నీళ్లను పోతిరెడ్డి ద్వారా రాయలసీమకు తరలిస్తుంటే హారతులు పట్టిన ఆనాటి కాంగ్రెస్ మంత్రులను కొట్టాలె. బనకచర్ల ద్వారా ఏపీకి గోదావరి, కృష్ణా నీళ్లను ధారాదత్తం చేసేందుకు కుట్రలు చేస్తున్న నిన్ను కొరడా దెబ్బలు కొట్టాలె రేవంత్‌రెడ్డి' అని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.పంపులు ఆన్ చేసి రైతాంగానికి నీళ్లు సరఫరా చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తే.. అది పక్కన బెట్టి అబద్ధాలతో నిండిన పీపీటీల కంపు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి పనికి రాని పీపీటీలతో మరోసారి అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని ఆరోపించారు.

# పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయమా?.. ఇక్కడుంది జగన్

మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆధ్వర్యంలో జరిగిన "బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ" సమావేశంలో పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొని ప్రసంగించారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి హయాంలో డీబీటీ ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లోనే నగదు జమ అయ్యేది. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే ఫెయిల్యూర్ అయ్యింది. జగన్ పర్యటనలకు రాకుండా పోలీసులు అడ్డుపడినా ప్రజలు ఆగడం లేదు. కూటమి ప్రభుత్వం బుడమేరు ముంపు గ్రామాలకు న్యాయం చేయలేకపోయింది. మాజీమంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ.. చంద్రబాబు అంటేనే మోసం.. ఆయన జీవితమే మోసం. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే. అందుకే ఆయన ఇంటిపేరు నారా కాదు.. మోసం. మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఎప్పుడైనా అమ్మ ఒడి గురించి ఆలోచించారా?. చంద్రబాబుకు మాత్రం ఒక్కడే కొడుకు...కానీ ప్రజలను మాత్రం ఇద్దర్ని కనమంటాడు. చంద్రబాబు నాయుడు గ్యారెంటీకి పవన్ కళ్యాణ్ ష్యూరిటీ అన్నారు. ఇప్పుడేమైంది?. ఏపీలో పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారు. సత్తెనపల్లిలో 113 మంది పై కేసులు పెట్టారు. ఏపీలో ఐపీఎస్ , ఐఏఎస్ అధికారులను జైలుకు పంపిస్తున్నారు. కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే ఎవరూ భయపడరు .. పారిపోరు. ఎక్కడా తగ్గేదే లేదు సోనియాగాంధీ, చంద్రబాబులను ఎదిరించి జగన్ పార్టీ పెట్టారు. ఆయన చిరంజీవిలాగా పార్టీ పెట్టి పారిపోయిన వ్యక్తి కాదు. మీరు ఎంత తొక్కితే అంత పైకి వచ్చే వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి. వంగవీటి మోహనరంగా , వైఎస్ రాజశేఖర్ రెడ్డి సన్నిహితులు. రంగా అనుచరుడిగా ఉన్న మల్లాది విష్ణుకి వైఎస్సార్ ఎమ్మెల్యేగా సీటు ఇచ్చారు. మల్లాది విష్ణు మళ్లీ అసెంబ్లీలో తన కంఠాన్ని వినిపిస్తారు. విజయవాడ పార్లమెంట్ పరిశీలకులు, మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డిది అబద్దాలు చెప్పే మనస్తత్వం కాదు. ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు గెలిచాడు... ప్రజలు ఓడిపోయారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని చూస్తే భారత రాజ్యాంగం గుర్తొస్తుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డిని చూస్తే ఆరోగ్య శ్రీ గుర్తుకు వస్తుంది. ఎన్టీఆర్ ను చూస్తే రెండు రూపాయల కిలో బియ్యం గుర్తొస్తుంది. ఈ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు విగ్రహం పెట్టాలి...అప్పుడు మోసాలు దౌర్జన్యాలు గుర్తుకొస్తాయి. తెలుగుదేశం పార్టీ నేతలే ఇంత మెజార్టీని నమ్మలేకపోతున్నారు. అంబటి రాంబాబులాగా అందరూ ఉత్సాహంగా పనిచేయాలిడిప్యూటీ మేయర్ ,శైలజారెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా కరువు తాండవిస్తుంది. చంద్రబాబు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేరలేదు.చంద్రబాబు కుటంబానికి మాత్రమే న్యాయం జరిగింది. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ మళ్లీ నిరూపించుకున్నారు. బ్రిటిష్ కాలం నాటి పాలన మళ్లీ మొదలైంది. విజయవాడ ధర్నా చౌక్ లో ప్రతి రోజూ ప్రభుత్వం పై ధర్నాలు జరుగుతున్నాయి. మెడికల్ విద్యార్థుల పట్ల అమానుషంగా ప్రవర్తించారు. చంద్రబాబు కాన్వాయ్ వద్ద ప్రజలు ఎవరూ లేరు. జగన్ కాన్వాయ్ వద్దకు ప్రజలు పెద్ద ఎత్తున వస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం దగ్గరపడింది. పూనూరు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు మేక తోలు కప్పుకున్న పులి. పల్నాడులో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను చంద్రబాబు హత్య చేయించారు. నాలుగు లక్షల మంది వాలంటీర్లకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత వైఎస్ జగన్ కి దక్కింది. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం దగ్గర పడింది అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వెలంపల్లి శ్రీనివాసరావు, సెంట్రల్ నియోజకవర్గ కార్పొరేటర్లు , నాయకులు , కార్యకర్తలు హాజరయ్యారు. క్రియాశీల రాజకీయాల నుంచి విరమించుకున్న తర్వాత తన శేష జీవితాన్ని పూర్తిగా ఆధ్యాత్మిక, వ్యవసాయ రంగాలకు అంకితం చేస్తానని ఆయన ప్రకటించారు.రాజకీయ జీవితం ముగిశాక, తాను వేదాలు, ఉపనిషత్తులను లోతుగా అధ్యయనం చేయాలనుకుంటున్నట్లు అమిత్ షా తెలిపారు. దీనితో పాటు, స్వయంగా సేంద్రీయ వ్యవసాయం చేస్తానని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో రసాయనిక ఎరువుల వాడకంపై ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారు.

## డీఎంఎఫ్‌ను మిషన్ మోడ్‌లో ముందుకు తీసుకెళ్లండి

రూ.లక్ష కోట్లు జమ చేశామని, దాదాపు రూ.90 వేల కోట్లు అభివృద్ధి పనుల కోసం మంజూరు చేశామని తెలిపారు. యాస్పిరేషనల్ జిల్లాల కోసం ప్రత్యేకంగా ప్రారంభించిన 'యాస్పిరేషనల్ డీఎంఎఫ్ ప్రోగ్రాం'లో భాగంగా ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యమిచ్చామన్నారు. ప్రస్తుతం దేశంలోని 112 యాస్పిరేషనల్ జిల్లాల్లో 106 డీఎంఎఫ్ యాస్పిరేషనల్ జిల్లాలున్నాయని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్ల వద్ద ఉన్న రూ.32 వేల కోట్ల నిధుల సద్వినియోగానికి ప్రణాళికలు రూపొంది ంచాలని, ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు.డీఎంఎఫ్‌తోపాటు సీఎస్ఆర్, ప్రభుత్వ పథకాలు, మైన్ మూసివేతకు సంబంధించిన కార్యక్రమాలను ఒకే వేదికపైకి తీసుకురావాలని చెప్పారు. డీఎంఎఫ్ ఎగ్జిబిషన్లలో స్వయం సహాయక సంఘాలు, మహిళలు, యువతను భాగస్వామ్యం చేయాలన్నారు. దేశంలో 70శాతం విద్యుత్ బొగ్గు ద్వారానే ఉత్పత్తి అవుతోందని, తద్వారా రాయల్టీగా వచ్చే నిధులను డీఎంఎఫ్ ద్వారా స్థానిక ప్రజల సంక్షేమానికి వినియోగించాలని సూచించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా అన్ని రాష్ట్రాల్లో డీఎంఎఫ్ ద్వారా విస్తృతంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఇటీవలే తెలంగాణ సవరించిన డీఎంఎఫ్ సూచనలు అమలు చేస్తోందన్నారు. రాజకీయ జోక్యానికి తావులేకుండా మైనింగ్ ప్రభావిత ప్రాంతాలకు న్యాయం చేసేందుకు ప్రజాప్రతినిధులతో కలెక్టర్లు సమన్వయం చేసుకుని కార్యక్రమాలు చేపట్టాలని, అక్రమ మైనింగ్‌ను అరికట్టడంలో ఇదెంతో ఉపయోగకరమన్న అభిప్రాయం వ్యక్తంచేశారు. తర్వాత రాష్ట్రాల పనితీరును అభినందిస్తూ ప్రశంసపత్రాలు అందజేశారు. అంతకు ముందు జన్‌పథ్‌లో ఏర్పాటు చేసిన డీఎంఎఫ్ ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి ప్రారంభించారు.

## పక్కా ప్రణాళికతోనే జగన్ పర్యటనలు చేస్తున్నారు

రైతుల సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన జగన్‌కు లేదని, కేవలం రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకే పక్కా ప్రణాళికతో యాత్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు.జగన్ పర్యటనలు సినిమా సెట్టింగుల్లా ఉన్నాయని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. "పరామర్శకు వెళ్తే రైతులను కలిసి మాట్లాడాలి కానీ, ఐదారు జిల్లాల నుంచి జనాన్ని తరలించడం ఎందుకు? ముందుగా వేసుకున్న పథకం ప్రకారమే రోడ్లపై మామిడి పండ్లను పోశారు. ఇది క్రిమినల్ మైండ్‌తో చేసే పని" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి చర్యలతో సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు.తోతాపురి మామిడి రైతుల సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. ఈసారి 7 లక్షల మెట్రిక్ టన్నుల బంపర్ క్రాప్ రావడం, పల్ప్ పరిశ్రమల వద్ద గతేడాది నిల్వలు ఉండటంతో ధర పడిపోయిందన్నారు. ఈ నేపథ్యంలో, పరిశ్రమలతో మాట్లాడి కిలో మామిడిని రూ.8కి కొనేలా ఒప్పించామని, ప్రభుత్వం తరఫున కిలోకు రూ.4 చొప్పున సాయం అందిస్తున్నామని వివరించారు. ఇప్పటికే అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొనుగోళ్లు జరుగుతున్నాయని స్పష్టం చేశారు.ప్రభుత్వం రైతులను ఆదుకుంటున్న తర్వాత కూడా జగన్ పర్యటనలు చేయడం వెనుక దురుద్దేశం ఉందని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలన్నదే ఆయన లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు.

అఖండ భూమి

శుక్రవారం 11-07-2025

# పిల్లల బంగారు భవిష్యత్తు కోసం.. బడివైపు ఒక అడుగు..!

## లక్ష్యం ఉంటే పేదరికం చదువుకు అడ్డు కాదు..!

## మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



**వింజమూరు జూలై 10 (అఖండ భూమి న్యూస్):** పిల్లల బంగారు భవిష్యత్తు కోసం. బడివైపు ఒక అడుగు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పిలుపుమేరకు జరుగుతుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. అందులో భాగంగా గురువారం ఉదయగిరి నియోజకవర్గం లోని కలిగిరి మండలం లోని మోడల్ హైస్కూల్ మరియు వింజమూరులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదు అని,ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు రావాలి.. వారి పిల్లల చదువు క్రమశిక్షణ గురించి తెలుసుకోవాలి. ఉపాధ్యాయులతో చర్చించాలి, ఉపాధ్యాయులు కూడా ఏ సబ్జెక్టులో పిల్లలు వెనుకబడి ఉన్నారో గుర్తించి, ఆ పిల్లల వివరాలను తల్లిదండ్రులకు తెలియజేయాలి. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలి,ఇదే మెగా పేరెంట్ టీచర్స్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 45094 పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. సుమారు రెండు కోట్ల మంది విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి భాగస్వామ్యం అయ్యారన్నారు. విద్య శాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యావ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుడుతూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం నిధులను జమ చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానిది అని తెలిపారు. త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కూడా తమ పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ఇలాంటి సమావేశాల్లో తప్పకుండా పాల్గొని, వారి పిల్లల పురోగతిని తెలుసుకొని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. అంతకుముందు విద్యార్థుల తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్ మ్యూజికల్ చైర్స్ ఆటల పోటీలు ముగ్గుల పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. వింజమూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే శ్ కాకర్ల సురేష్ తనిఖీ చేశారు. విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, ఎంఈఓ మధుసూదన్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిహెచ్ మాలకొండయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, మండల కన్వీనర్లు బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, గూడా నరసారెడ్డి, పూసల వెంగప నాయుడు, వింజమూరు సర్పంచ్ నల్లగొండ్ల సృజన జనసేన కోఆర్డినేటర్, కొట్టే వెంకటేశ్వర్లు, జనసేన వింజమూరు మండల కన్వీనర్ బండారు సత్యనారాయణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులిచర్ల నారాయణరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు డేగ మధు యాదవ్, వింజమూరు సీనియర్ నాయకులు, మంచాల శ్రీనివాసులు నాయుడు, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, కోడూరు నాగిరెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు, ముంతా శ్రీనివాసులు యాదవ్, దాట్ల రమేష్ రెడ్డి, గంగ పట్ల హజరత్, లేట్ జయన్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం ( మెగా పి టి ఎం 2.0 )





## విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దండి.

**అల్లవరం జూలై 10 (అఖండ భూమి న్యూస్):** ది 10.07.2025 మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0 దేవగుప్తం జెడ్ .పి . పి హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయులు శ్రీ %చీ% వేణుగోపాలస్వామి గారి అధ్యక్షతన జరిగింది ఉదయం 9 గంటలకు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఆహ్వానం ఆహ్వా నం, రిజిస్ట్రేషన్, ఫోటో షూట్, అనంతరం క్లాస్ రూమ్ లో విద్యార్థి తల్లిదండ్రులుతో ఇన్విటేషన్ జరిగింది ప్రధాన ఉపాధ్యాయులు అధ్యక్షతన సభ నిర్వహించడం మైనది. ఈరోజు జడ్పీ హైస్కూల్లో డయాస్ నిర్మాణానికి విగ్నేశ్వర కన్స్ట్రక్షన్ వారు జాలెం కృష్ణ రాంబాబు అండ్ సన్స్ వారు ధన సహాయంతో హైస్కూల్ డయాస్ నిర్మాణానికి రెండు లక్షల 25 వేల రూపాయలతో డయస్ నిర్మించినారు. స్కూల్ యాజమాన్యం కృష్ణ ,రాంబాబు చేసిన సహాయానికి మీ రుణం తీర్చుకోలేమని స్కూల్ యాజమాన్యం పిల్లలు తల్లిదండ్రులు అభినందించి సన్మానం చేసినారు . కొంతమంది ధన సహాయంతో హై స్కూల్ గేటును ఆకుల లక్ష్మణరావు గారు, హైస్కూల్ కు %ూ% ప్రింటర్ను చింతా రామకృష్ణ సహాయం చేసినారు. తధానంతరం ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల తనకెంతో బాధ్యత ఉంటుందో తల్లిదండ్రులకు అంతే బాధ్యత కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత శిఖరాలకు విద్యార్థులు చేరుకుంటారని అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేసిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 2.0 ను గురువారం దేవగుప్తం జెడ్పీ పి పి హైస్కూల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు ప్రతి విద్యార్థిని వారి తల్లిదండ్రులు వద్దకు చేర్చి పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు వారు నడవడిక ఆరోగ్యం అనే విషయాలపై కూలంకోసంగా తల్లిదండ్రులకు ఆయా క్లాసు ఉపాధ్యాయులు వివరించారు ముఖ్యంగా పాఠశాలల్లో చదివి విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సదుద్దేశంతో ప్రభుత్వం తల్లికి వందన పేరుతో డబ్బులను తల్లులు ఖాతాల్లో జమ చేస్తూ ప్రోత్సహిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాధన వెంకటరావు జడ్పిటిసి కొనుకు గౌతమి మహేష్, ఎంపీపీ ఇళ్ల శేషారావు , టిడిపి సీనియర్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు వేగిరాజు వెంకటరాజు ,ఎంపీటీసీ ముత్తా బత్తుల రాంబాబు, పోతుల నాగరాజు, ఆకుల లక్ష్మణరావు ,వైఎస్ఆర్సిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతా రామకృష్ణ, కొప్పిశెట్టి రామకృష్ణ, కుడుపూడి సూర్య ప్రకాశం , ఈతకోట సతీష్ , పీఎంపీ డాక్టర్స్ పోతుముడి సురేష్, పోతుముడి శ్రీను, చిట్టూరి శ్రీనివాస్, పోతుల వెంకటేశ్వరరావు మరియు తల్లిదండ్రుల పిల్లలు పాల్గొన్నారు

# నేటి పౌరులు రేపటి బంగారు భవిష్యత్తు

## బాలిక ల-2 ఆశ్రమ పాఠశాల ముఖ్య అతిథిగా పాల్గొన్నా జడ్పీటీసీ దిసారి గంగరాజు...?

## విద్యార్థుల తల్లిదండ్రులు నెలకు ఒక సరే రావాలి హెచ్ఎం మంగమ్మ...!







**అనంతగిరి అల్లూరి జిల్లా జూలై 10 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకొని అమలు చేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాబట్టి విద్యార్థుల పట్ల తమకెంత బాధ్యత ఉంటుందో తల్లిదండ్రులకు అంతే బాధ్యత కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత శిఖరాలకు విద్యార్థులు చేరుకుంటారని అనంతగిరి జడ్పీటీసీ దిసారి గంగరాజు విద్యార్థుల తల్లిదండ్రులతో పిలుపు నివ్వడం జరిగింది. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు మీరు గమనించవలసిన విషయం మీ ఒక కుమారులు కుమార్తెలు సమాజంలో జరుగుతున్న కొన్ని చెడు అలవాట్లకు బానిస కాకుండా తగు జాగ్రత్తలు విద్యార్థుల తల్లిదండ్రులుగా మీకు కూడా పూర్తి బాధ్యత ఉంటుందని ఆయన కోరారు. అలాగే అనంతగిరి బాలికల -2 ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హెచ్. ఏం. మంగమ్మ మాట్లాడుతూ మొదటి తల్లిదండ్రులు మీరైతే పాఠశాలలో చేర్పించిన తర్వాత రెండో తల్లిదండ్రులు మేము కాబట్టి పాఠశాలలో చదువుతుండగా మా తోటి ఉపాధ్యాయులతోపాటు మేము కూడా విద్యార్థులపై దృష్టి పెట్టి ఉంటామని ఆమె తెలిపారు. అలాగే మీరు కూడా విద్యార్థులు పాఠశాల సెలవులపై మీ ఒక ఇంటిలో విద్యార్థులు వచ్చినప్పుడు వారు ఏమి చేస్తున్నారని ఒక కంటి చూపు వారిపై గమనించి ఉంచాలని ఆమె అభిప్రాయపడ్డారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం 2.0 ను గురువారం నాడు అనంతగిరి బాలికల-2 ఆశ్రమ పాఠశాలలో ఆహ్లాదకరమైన నాట్యం విద్యార్థులు తల్లిదండ్రులతో ముగ్గుల పోటీలు కార్యక్రమం నిర్వహించారు. అనంతగిరి బాలికల-1 ఆశ్రమ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని తల్లిదండ్రులు తమ పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు . వారి నడవడిక ఆరోగ్యం అనే విషయాలపై తాగు జాగ్రత్త లు తల్లిదండ్రులకు ఆయా క్లాస్ ఉపాధ్యాయులు విద్యార్థుల పై దృష్టి పెట్టి ఉండాలని ఆయన వివరించారు, అనంతరం అనంతగిరి (బాయ్స్) ఆశ్రమ పాఠశాల తల్లిదండ్రుల్లో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు అప్పలస్వామి మాట్లాడుతూ రేయింబగళ్లు విద్యార్థుల అభివృద్ధికై కృషి చేస్తున్నామని వివరించారు, విద్యార్థులు కూడా అదే రీతిలో చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పుడే చదివిన పాఠశాలకు పుట్టు పెరిగిన ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకు వస్తారని విద్యార్థులకు హితబోధ చేశారు. ముఖ్యంగా పాఠశాలల్లో చదివే విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సదుద్దేశంతో ప్రభుత్వము తల్లికి వందనం పేరుతో ఒక కుటుంబంలో ఎంతమంది బడి ఈడు పిల్లలు ఉన్నారో అంతమందికి రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం 13వేల రూపాయలు తల్లుల ఖాతాల్లో జమ చేస్తూ ప్రోత్సహిస్తున్నారని వివరించారు. ఈ విద్యా సంవత్సరానికి 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులు దాటిన ప్రతి విద్యార్థికి 20వేల రూపాయలు తల్లుల ఖాతాల్లో వేసేందుకు ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారని తెలిపారు. దీంతో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను క్షుణ్ణంగా అభ్యసించి మంచి నడవడిక తో క్రమశిక్షణతో కూడిన విద్యను పొందాలని ఆయా ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూచించారు, అనంతరం సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన తల్లిదండ్రులకు పాఠశాల ప్రాంగణంలోని భోజన సదుపాయం ఏర్పాటు చేశారు దీంతో పాఠశాల ప్రాంగణమంతా సందడి వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో అనంతగిరి రెవిన్యూ శాఖ అధికారి మాణిక్యం, పోలీస్ శాఖ అధికారి శ్రీనివాస్ రావు, మహిళా పోలీస్ లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు మండల ప్రజా నాయకులు పాఠశాల కమిటీ చైర్మన్ లు తో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సగర పేటలోతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 10 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామపంచాయతీ సగరపేటలోని మోడల్ ప్రైమరీ స్కూల్లో జిల్లా ఐక్య ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి పడాల వీర వెంకట సత్యనారాయణ (పీవీ మాస్టర్) అధ్యక్షతన జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ పాఠశాల అభివృద్ధి కోసం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పివి మాస్టారు 3 లక్షల రూపాయలు విరాళంగా అందించారు. భగీరథ యూత్ ఆధ్వర్యంలో సరస్వతి దేవి విగ్రహం, సగరపేట గ్రామ పెద్దలు 15000, మెగా ఫ్యాన్స్ యూత్ 10000, నందమూరి ఫ్యాన్స్ యూత్ 5000, టిడిపి నేతలు పోంద్రు బాలనాగు కంప్యూటర్, పడాల బాలాజీ కంప్యూటర్, డాక్టర్ రమణ 25000, నక్క పెద్ద వెంకటేశులు, నక్క చిన్న వెంకటేశులు, ముల్కి వీర అప్పలరాజు, గాది జీయ్యాన్న, స్కూల్ స్టేజి నిర్మాణం, గండికోట రామస్వామి 15,000, గాది నాగరాజు 10000, విరాళాలు అందించి స్కూల్ అభివృద్ధికి తోడ్పాటు అందించారు. 3 లక్షల రూపాయలు అందించిన పడాల వీర వెంకట సత్యనారాయణ (పివి మాస్టారు) ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించారు. స్కూల్ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకురావడానికి ప్రతి సంవత్సరం మెగా పేరెంట్స్, టీచర్స్ డే ఏర్పాటు చేసి రెండో సంవత్సరం కూడా విజయవంతంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారని ప్రతి ఒక్కరు కూడా ఆ గ్రామంలో ఉన్న పెద్దలు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా విరాళాలు ఇవ్వాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఈ మౌలిక వసతులు ఉపయోగించుకుని మంచి విద్యను అభ్యసించి మంచి ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సగర పేటకుటమి నాయకులు, గ్రామ ప్రజలు, నియోజవర్గ కూటమి నాయకులు విద్యాశాఖ అధికారులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకంపల్లి సొసైటీ నూతన చైర్మన్ పాలకుర్తి ఆదినారాయణ



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 10 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం నాయకంపల్లి సొసైటీ చైర్మన్ గా పాలకుర్తి ఆదినారాయణ నియమితులయ్యారు. జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేటశాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్న పాలకుర్తి ఆదినారాయణ నాయకంపల్లి సొసైటీ త్రిసభ్య కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన కుంచే రామకృష్ణ (సూరంపాలెం) బొక్కం సత్యనారాయణ(యల్లమిల్లి)ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీల ఆధ్వర్యంలో సొసైటీలు మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. ఆదినారాయణ మాట్లాడుతూ నాయకంపల్లి సొసైటీ చైర్మన్ గా మళ్లీ అవకాశం కల్పించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నాయకంపల్లి సొసైటీని వారి సహకారంతో మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు సొసైటీ ద్వారా లభించే రాయితీలు అందిస్తూ వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. సొసైటీ చైర్మన్ గా నియమితులైన పాలకుర్తి ఆదినారాయణకి పలువురు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుంచె రాజా, పాలకుర్తి వీరభద్రరావు, మల్లి రెడ్డి వీరభద్ర చౌదరి, గోలికొండలరావు, మాసిన సత్యనారాయణ, పాలకుర్తి సురేష్ కుమార్, పాలకుర్తి లక్ష్మీపతిరావు, ఉండవల్లి చందు, పోలిన ఆంజనేయులు, పోతుల దుర్గారావు, ఈడుపుగంటి ఉప్పరయ్య, పాలకుర్తి సత్యనారాయణ, ఈ గంగాధర్ చౌదరి, పెనుమర్తి భాస్కరరావు, బిక్కిన వెంకటరమణ, ముత్యాల భాస్కర్ రావు, అల్లం గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# యల్లమిల్లిలోమెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం





**కాకినాడ జిల్లా గండేపల్లి జూలై 10 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం గండేపల్లి యల్లమిల్లి గ్రామంలో హై స్కూల్, మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఎంపీపీ స్కూల్లో ఘనంగా ప్రారంభమైనది. ముందుగా ఈ కార్యక్రమం సర్వేపల్లి రాధాకృష్ణ సరస్వతి పూజతో ప్రార్థనతో తల్లిదండ్రులు ఉపాధ్యాయ ఆత్మీయ సమావేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యల్లమిల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) స్కూలుకు 15 వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టం బహుకరించి మధ్యాహ్నం జరిగిన భోజనాలకు స్వీట్స్, పెరుగు అందించారు. సీఎం మాట్లాడుతూ జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ సహకారంతో ప్రాథమిక పాఠశాలను పదోతరగతి వరకు అప్ గ్రేట్ చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పిల్లలకు మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ఏర్పాటు చేయడానికి ఈరోజు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు.ఈ ఆత్మీయ సమావేశాల ద్వారా తల్లిదండ్రులకి ఉపాధ్యాయు లు పిల్లల విద్యకు సంబంధించి దగ్గర సంబంధాలు ఏర్పడతాయని విద్యలో పిల్లలు ఏ స్థాయిలో చదువుకుంటున్నారో తెలుసుకోవచ్చున్న ఆశయంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పదవ తరగతిలోనూ పరీక్ష ఫలితాల్లోనూ మంచి ఫలితాలను పిల్లల సాధించిన పట్ల అభినందించారు. భవిష్యత్తులో కూడా తల్లిదండ్రుల కలలను నిజం చేయడం కోసం ఉపాధ్యాయులు మంచి చదువు అందించి మరింత గుర్తింపును పాఠశాలకు తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నూకతట్టు నాగజ్యోతి, పెనుమర్తి భాస్కరరావు, మద్దిపూడి వీర వెంకట సత్యనారాయణ, దేవిశెట్టి బాబ్జి, మాదిరెడ్డి కృష్ణార్జున, కలిపే శేషయ్య, నూకతట్టు రాము తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ శాఖ బాలికల నూతన వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లాజగ్గంపేట జూలై 10 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సచివాలయం 2 వద్ద సాంఘిక సంక్షేమ శాఖ బాలికల నూతన వసతి గృహాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. తరగతి గదులను ఎస్వీఎస్ అప్పలరాజు, విశ్రాంతి గదులను జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, వంటశాలను మారిశెట్టి భద్రం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థిని లను పేరుపేరునా పలకరించి చక్కగా చదువుకోవాలని సూచించారు. అనంతరం హాస్టల్ వార్డెన్ రోజా ఎమ్మెల్యే నెహ్రూ కు ఇంతటి చక్కటి వసతి సముదాయాన్ని బాలికలకు ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ రామవరం ఇందిరా యానాదుల కాలనీలో సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహం శిథిలావస్థకు చేరుకోవడంతో వారికి ఇక్కడ నూతన వసతి గృహం ఏర్పాటు చేశామని వారికి అన్ని రకాల సౌకర్యాలు ఇక్కడ కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ సత్యనారాయణ, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వై వాణి, ఎండిఓ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బో దిరెడ్డి శ్రీనివాస్ వేములకొండ జోగారావు, ఈవోపీఆర్డి భాస్కరరావు, హాస్టల్ వార్డెన్స్ రోజా, ప్రభాకర్, నండ్ల చిరంజీవి, రాయి సాయి, పంచాయతీ సెక్రెటరీ శివ అధిక సంఖ్యలో విద్యార్థిని ల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నవధాన్యాల సాగుతో భూమి సారవంతం.

## జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఆనందరావు.





**వేపాడ జూలై 10 (అఖండ భూమి న్యూస్):** రైతులు వ్యవసాయ భూముల్లో పోడు భూముల్లో నవధాన్యాల సాగు చేయడం వలన సారవంతం పెరుగుతుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ ఎం. ఆనంద రావు అన్నారు. మండలంలోని కొండగంగుపూడి,బొద్దాం గ్రామాల్లో ఆయన గురువారం నవధాన్యాల సాగును పరిశీలించారు. నవధాన్యాలు వేయడం వలన రైతులకు ఎరువులకయ్యే ఖర్చు మిగులు తుందని, ఎటువంటి రసాయనిక పురుగు మందులు వాడనవసరం లేదని ఆయన తెలియజేశారు. అలాగే నవధాన్యాలు వేయడం వలన భూములో జీవ వైవిధ్యం పెరిగి భూములు వివిధ రకాల పోషకాలు పెరగడం వలన ప్రధాన పంటకు అవసరమైన పోషకాలను భూమి ద్వారా అందించడం జరుగుతుందని రైతులందరూ నవధాన్యాలు సాగవైపు మారాలని రైతులు వ్యవసాయాన్ని పండగ చేసుకోవాలని రైతులకు తెలియజేశారు.అలాగే బొద్దాం గ్రామంలో ఎం. రామలక్ష్మి పొలంలో 30రకాల విత్తనాలు 25 కేజీల నవధాన్యాలు పంటలో పంట కోత ప్రయోగం చేశారు. నవధాన్యాలు వేసిన పొలాల్లో కలుపు కూడా అదుపులోకి వస్తుందని రైతులకు తెలియజేశారు.ఈ సందర్భంగా కొండ గంగుపూడి గ్రామంలో సభల్ ప్రాజెక్టు ద్వారా నిర్మించిన రాతి కట్టలను క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అలాగే అడవుల పెంపకంలో భాగంగా సుస్థిర వ్యవసాయ కేంద్రం ద్వారా రైతులకు వేపనూనె,వర్మి కంపోస్ట్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం రీజనల్ కోఆర్డినేటర్ వెంకటరావు ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ ఈశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ పెంటయ్య,రైతులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 11-07-2025

## బల్లంకిలో 85 పశువులకు వైద్య సేవలు

పశు వైద్యాధికారిణి కే. గాయత్రి





**వేపాడ జూలై 10 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని బల్లంకి గ్రామంలో ఉచిత పశు గర్భకోశ మరియు ఆరోగ్య శిబిరం నిర్వహించి 80 మంది పాడి రైతులకు చెందిన 85 పశువులకు వైద్య సేవలు అందించడం జరిగిందని మండల పశు వైద్యాధికారిణి కోరాడ గాయత్రి అన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా గురువారం 85 పశువులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే, పాడి రైతులకు పశుగ్రాసం పెంపకం వలన కలిగే లాభాలు, పశుగ్రాస ప్రాముఖ్యత, పశుగ్రాస పెంపకం కోసం ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలపై ఏరియా పశు వైద్యశాల ఎస్.కోట సహాయ సంచాలకులు డాక్టర్. చలపతిరావు అవగాహన కల్పించారు. ఈ ఉచిత పశు వైద్య శిబిరంలో వేపాడ పశువైద్య సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

## మన వెంకటగిరి - మన MLA కురుగొండ్ల



**వెంకటగిరి జూలై 10 (అఖండ భూమి న్యూస్):** ఘనంగా జరిగిన మెగా పేరెంట్ - టీచర్స్ సమీవేశంలో జిల్లా కలెక్టర్ గారితో కలిసి పాల్గొన్న కురుగొండ్ల వెంకటగిరి పట్టణంలోనీ రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న లిమన వెంకటగిరి - మన %మీాూా% కురుగొండ్లలిజరిగిన మెగా పేరెంట్ - టీచర్స్ సమీవేశంలో జిల్లా కలెక్టర్ గారితో కలిసి పాల్గొన్న కురుగొండ్లలివెంకటగిరి పట్టణంలోనీ రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న మోడల్ స్కూల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ఏర్పాటు చేసిన మెగా పేరెంట్ - టీచర్స్ సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ గారితో కలిసి పాల్గొన్న శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గారులిఈ కార్యక్రమములో పట్టణ, రూరల్ అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు, తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు, రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ నాయకులు, మండల నాయుకులు, స్కూల్ పిల్లలు, వారి తల్లిదండ్రులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు స్కూల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ఏర్పాటు చేసిన మెగా పేరెంట్ - టీచర్స్ సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ గారితో కలిసి పాల్గొన్న శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గారులి ఈ కార్యక్రమములో పట్టణ, రూరల్ అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు, తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు, రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ నాయకులు, మండల నాయుకులు, స్కూల్ పిల్లలు, వారి తల్లిదండ్రులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వేపాడలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

భారీ అన్న సమారాధన. లిపాల్గొన్న వేలాది మంది భక్తులు.





**వేపాడ జూలై 10 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వేపాడలో గల సాయిబాబా ఆలయం వద్ద గురు పౌర్ణమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6గంటల నుంచి స్వామివారికి దీప దూప నైవేద్యాలతో పాటు మొక్కులు చెల్లించుకుని కానుకలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా సాయి భక్త భజన బృందం సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. గురు పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని మధ్యాహ్నం 12 గంటల నుండి బాబా ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధనలో వేపాడ,వల్లంపూడి, బక్కునాయుడు పేట,తదితర గ్రామాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదాలు స్వీకరించారు.

## తల్లికి వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 10 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తల్లికి వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థిని విద్యార్థులకు చదువుకొనుటకు ఆర్థిక సహాయం చేసినందున వారి రుణం తీర్చుకోలేమని మన సాంప్రదాయ ప్రకారం గా విద్యార్థిని విద్యార్థులు తన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడం ఎలా అనే సందర్భంలో తల్లిదండ్రుల పాదాలను కడిగి వారి రుణం తీర్చుకోవడం జరుగుతుందని పిల్లలు వాపోయారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చూసుకోండి : ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) జూలై 10 (అఖండ భూమి న్యూస్):** గురు పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు నగరంలోని శ్రీ షిరిడి సాయి బాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలులితన సతీమణి శ్రీలక్ష్మితో కలిసి మారుతీనగర్ లోని బాబా ఆలయానికి వెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి 3వ రోడ్డు, వేమన టెలిఫోన్ భవన్, మారుతీ నగర్ ఆలయాల్లో పూజలు నియోజకర్గ ప్రజలకు సుఖసంతోషాలతో ఉండాలని పూజలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని ఆలయ కమిటీలకు సూచన అయన వెంట కమిటీ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమెరికా నుంచి వచ్చి తండ్రి అంత్యక్రియలు నిర్వహించిన అమ్మాయి



**ఆలమూరు,జూలై 10(అఖండ భూమి న్యూస్):** అమ్మాయిలు అన్ని రంగాలలో అబ్బాయిలకు దీటుగా దూసుకుపోతున్నారు. అయితే తల్లిదండ్రుల అంత్యక్రియల విషయంలో అబ్బాయిలకి అవకాశం ఇస్తున్నారు.అమ్మాయిల పాత్ర అక్కడ ఉండటం లేదు. ఎన్నో శతాబ్దాలుగా ఇదే ఆచారం అంటున్నారు. కాని రోజులు మారాయి. అబ్బాయిలు అమ్మాయిల సమానమనే నినాదం నిదానంగా విస్తరిస్తుంది.అందుకునే తమ సంతానంలో అబ్బాయి లేదు అనే బెంగ తీరిపోతుంది. గతంలో అబ్బాయిలు లేని వారికి అంత్యక్రియలు సమీప బంధువులతో నిర్వహించేవారు తప్ప అమ్మాయికి అవకాశం కల్పించేవారు కాదు.పల్లెల్లో ఈ ఆచారం మరింత ఎక్కువగా ఉండేది. ఇప్పుడు ఆ బాధ్యతలు అమ్మాయిలే నెరవేస్తున్నారు. అలాంటి సంఘటనే ఇది. ఎపి వెటర్నరీ నాన్ గాడియట్స్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు, ఆలమూరు మండలం పినపళ్ల గ్రామీణ పశు వైద్యాధికారి డాక్టర్ ఈదల శ్రీనివాస్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయనకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఆయనకు ఏనాడు కుమారుడు లేడు అనేది లేకుండా ఇద్దరు అమ్మాయిలను పెంచి పోషించారు.పెద్ద అమ్మాయి హరిష ది తాపేశ్వరం కాగా చిన్న అమ్మాయి గాయిత్రి అమెరికాలో ఉంటుంది. గాయిత్రి గురువారం అమెరికా నుండి ఇంటికి చేరుకుని తండ్రి శ్రీనివాస్ అంత్యక్రియలు ఆలమూరు శ్మశానవాటికలో సంపూర్ణంగా నిర్వహించింది.ఎందురో అమ్మాయిలకు ఆదర్శంగా నిలిచింది.

## కార్పొరేట్ స్థాయి విద్యా ఉచితంగా అందుబాటులో ఉంచాలన్నదే ప్రత్తిపాటి లక్ష్యం : వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి

10 వ వార్డు మున్సిపల్ పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ ఆత్మీయ సమావేశం..







**చిలకలూరిపేట జూలై 10 (అఖండ భూమి న్యూస్):** స్థానిక 10వ వార్డు లో ఉన్న మున్సిపల్ పాఠశాలలో గురువారం మెగా పేరెంట్, టీచర్ ఆత్మీయ సమావేశం ప్రధాన ఉపాధ్యాయురాలు అనురాధ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విచ్చేసిన వారికి విద్యార్థినులు గులాబీ పువ్వులను అందించారు,ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి,పార్టీ నాయకులు యూనిట్ ఇంచార్జి, షేక్ అబ్దుల్ మజీద్.వార్డు సెక్రటరీ షేక్ దరియా వలి, పాఠశాల పేరెంట్ కమిటీ ఛైర్మెన్ ఎస్.విజయ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు,ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన విధానాన్ని అందించాలని కృత నిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. స్థానిక శాసన సభ్యులు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సారు కూడా పేద ప్రజలకు సంబంధించిన పిల్లలకు ఉచితంగా అత్యున్నతమైన విద్యానందించాలనే , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి, కేంద్రీయ విద్యాలయం,గురుకుల పాఠశాల,ముస్లిం మైనార్టీ బాలికల పాఠశాల లాంటి ఎన్నో ప్రభుత్వ పాఠశాలలను ఈ నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం జరిగిందనీ. పేద పిల్లలు చదువుకుంటేనే వారి భవిష్యత్తు బాగుంటుందని భవిష్యత్ తరాలకోసం ఎంతో ముందు చూపుతూ ఇటువంటి కార్యక్రమాలను పుల్లారావు తీసుకురావడం జరిగిందని,విద్యార్థుల తల్లి దండ్రులు తమ పిల్లలను ఆయా పాఠశాలలో చదివించుకుని పిల్లల భవిష్యత్తు కు మంచి మార్గాన్ని అందించాలని కోరారు. అదే విధముగా పాఠశాలలో కావలసిన మౌలిక వసతులు , సదుపాయాలు కల్పనలో మా సహకారం ఎల్లపుడు అందిస్తామని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా పిల్లలకు విద్యానందించాలని కోరారు.యూనిట్ ఇంచార్జి షేక్ అబ్దుల్ మజీద్ మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలలో ఈ ప్రాంతంలో ఉన్న మధ్య తరగతి ,దిగువ మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లలు చదువు కునేందుకు అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు, గతంలో ఇదే పాఠశాలలో చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారు ఎంతోమంది ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఫర్జాన్ పర్వీన్, విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి దేశ భవిషత్తు

- విద్యార్థినీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దండి.
- చదువు సంధ్యలతో పాటు సంస్కారం ముఖ్యం.
- టెక్నాలజీని సద్వినియోగం చేసుకొని బంగారు భవిషత్తుకు బాటలు వేసుకోండి.



**నెల్లూరు జూలై 10 (అఖండ భూమి న్యూస్):** భావి పౌరుల భవిషత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కాదు తల్లి తండ్రులు కూడా శ్రద్ధ చూపాలి. ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047 దార్శనికత, పాలనా దక్షతను ఆదర్శంగా తీసుకోండి. నారా లోకేష్ విద్యా శాఖ బాధ్యతలు చేపట్టాక ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు మెరుగయ్యాయి. మెగా టీచర్ - పేరెంట్ మీట్ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఉచిత విద్యతో పాటు నాణ్యమైన భోజనం, స్టడీ కిట్స్, తల్లికి వందనం లాంటి ఆర్థిక ప్రోత్సాహాలతో విద్యా రంగాన్ని బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . మెగా టీచర్ - పేరెంట్ మీట్ లో ముఖ్య అతిధిగా పాల్గొనేందుకై విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని %ాఖ=ూా% మరియు %ఃణూచీ=% కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ గతంలో నాలుగైదు క్లాసులకు ఒకే ఉపాధ్యాడుంటే నారా లోకేష్ గారు విద్యా శాఖ బాధ్యతలు చేపట్టాక క్లాస్ కు ఒక ఒక టీచర్ విధానం ప్రవేశ పెట్టారన్నారు. విద్యార్థినీ విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కాదు తల్లి తండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పిల్లలకు చదువు సంధ్యలతో పాటు సంస్కారం కూడా చాలా ముఖ్యమన్నారు. విద్యార్థుల భవితవ్యాన్ని నిర్ణయించేది నైతిక విలువలేనన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్స్ ప్రపంచాన్ని శాసిస్తున్న ఈ రోజులలో టెక్నాలజీని సద్వినియోగం చేసుకొని బంగారు భవిషత్తుకు బాటలు వేసుకోవాలని ఆమె విద్యార్థులకు హితోపదేశం చేశారు. చంద్రబాబు నాయుడు గారి విజన్ 2047 దార్శనికత, పాలనా దక్షతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పిల్లలకు బాల్యం నుంచే నైతిక విలువలు నేర్పాలని ఆమె పేర్కొన్నారు. చదువులో రాణించి జన్మనిచ్చిన తల్లి తండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యులకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులకు ఆశీస్సులు అందచేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మెన్ యారటపల్లి శివకుమార్ రెడ్డి, కౌన్సిలర్లు పుట్టా లక్ష్మి కాంతమ్మ, తాళ్ల వైష్ణవి, చీర్ల ప్రసాద్, రాచూరి సత్యంలతో పాటు %ఃణూచీ=% కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పాఠశాలలు నెలకొకసారి రావాలి

పి. మాకవరం ఆశ్రమ పాఠశాల హెచ్ఎం" సుమర్ల సంధ్య"





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 10 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థుల పట్ల తమకెంత బాధ్యత ఉంటుందో తల్లిదండ్రులకు అంతే బాధ్యత కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత శిఖరాలకు విద్యార్థులు చేరుకుంటారని పి మాకవరం ప్రధానోపాధ్యాయురాలు సుమర్ల సంధ్య అభిప్రాయపడ్డారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం 2.0 ను గురువారం పీ మాకవరం బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు. ప్రతి విద్యార్థిని వాడి తల్లిదండ్రులు వద్దకు చేర్చి పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు . వారి నడవడిక ఆరోగ్యం అనే విషయాలపై కూలం కోసంగా తల్లిదండ్రులకు ఆయా క్లాస్ ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం తల్లిదండ్రుల్లో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు సుమర్ల సంధ్య మాట్లాడుతూ రేయింబగళ్లు విద్యార్థుల అభివృద్ధికై కృషి చేస్తున్నామని విభజించారు. విద్యార్థులు కూడా అదే రీతిలో చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పుడే చదివిన పాఠశాలకు పుట్టు పెరిగిన ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకు వస్తారని విద్యార్థులకు హితబోధ చేశారు. ముఖ్యంగా పాఠశాలల్లో చదివే విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సదుద్దేశంతో ప్రభుత్వము తల్లికి వందనం పేరుతో డబ్బులను తల్లులు ఖాతాల్లో జమ చేస్తూ ప్రోత్సహిస్తున్నారని వివరించారు. ఈ విద్యా సంవత్సరానికి 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులు దాటిన ప్రతి విద్యార్థికి 20వేల రూపాయలు తల్లుల ఖాతాల్లో వేసేందుకు ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారని తెలిపారు. దీంతో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను క్షుణ్ణంగా అభ్యసించి మంచి నడవడిక తో క్రమశిక్షణతో కూడిన విద్యను పొందాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు అనంతరం సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన తల్లిదండ్రులకు పాఠశాల ప్రాంగణంలోని భోజన సదుపాయం ఏర్పాటు చేశారు దీంతో పాఠశాల ప్రాంగణమంతా సందడి వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ తో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విపిఆర్ పేరు చెబితే చాలు ప్యాంట్ తడిచిపోతోంది



- వైసీపీ నీచ సంస్కృతిని సభ్య సమాజం చీదరించుకుంటోంది.
- ఎంపీ వేమిరెడ్డికి ఉంది అభిమానులు కాదు... భక్తులు
- కొన్ని వేలమందికి మూడు పూటలా కడుపు నింపుతున్నారు
- ప్రసన్నను ముందుకు నెట్టి అనిల్ కుమార్ రాజకీయ పబ్బం గడుపుతున్నాడు

**నెల్లూరు జూలై 10 (అఖండ భూమి న్యూస్):** సభ్య సమాజం తలదించుకునేలా కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలు వైసీపీ నీచ సంస్కృతికి నిదర్శనమని టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి అన్నారు. నగరంలోని టిడిపి కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశాంతిరెడ్డిపై నీచపు మాటలు మాట్లాడిన, దాన్ని వెనకుండి ప్రోత్సహించిన అనిల్ కుమార్ యాదవ్‌లను మహిళా లోకం చీదరిచుకుంటోందని దుయ్యబట్టారు. విపిఆర్ పేరు చెబితేనే వారికి ప్యాంటు తడిచిపోతోందని ధ్వజమెత్తారు. అనిల్ కుమార్ యాదవ్ ఒక టపాస్ బాలు లాంటి వ్యక్తి అని అన్నారు. సమాజంలో సిగ్గు ఎగ్గు లేకుండా జీవిస్తున్న వ్యక్తులు, బూతుల రాజకీయానికి కేరాఫ్ అడ్రస్ ప్రసన్న కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ అని విమర్శించారు. గతంలో ఎంపీ వేమిరెడ్డి దంపతుల కాళ్లు పట్టుకొని డబ్బులు దండుకున్న చరిత్ర మర్చిపోవద్దని హెచ్చరించారు. జైలుకు వెళుతున్న నాయకులకు పిలిచి మరి జగన్మోహన్ రెడ్డి టికెట్లు ఇస్తున్నాడని, అందుకే అనిల్ కుమార్, ప్రసన్న జైలుకు వెళ్లడానికి సిద్ధమవుతున్నారన్నారు. అనిల్ కుమార్ నెల్లూరు, పల్నాడు లో అన్నిచోట్ల సున్నాతో పాతాళానికి చేరాడని, ఇప్పుడు నేదురుమల్లి రామ్‌కుమార్ గారి గొంతు కోసేలా వెంకటగిరి కోసం ప్రయత్నిస్తున్నాడన్నారు. టికెట్ కన్ఫర్మ్ చేసుకోవడానికి ఈ దాడి గేమ్ ఆడారన్నారు. ఎంతో ఉన్నత స్థానంలో ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి గారి మీద తప్పుడు మాటలు మాట్లాడుతూ పబ్బం గడుపుతున్నారన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడిన దాంట్లో తప్పేముంది అంటున్న అనిల్.. ఈ వ్యాఖ్యలను మీ ఇంట్లో ఆడవాళ్లు మహిళలకు చూపాలని సూచించారు. మీరు మాట్లాడిన మాటలకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా లోకం భగ్గుమందని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి సొంత చెల్లిని ఏ విధంగా డామేజ్, చేసాడో ఈరోజు ప్రసన్నకుమార్ రెడ్డి కూడా అదే చేశాడన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఒక తాచుపాములాంటి వ్యక్తి అని, అనిల్ కుమార్ మంత్రిగా చేసి ఒక్క అభివృద్ధి కూడా చేయలేదన్నారు. సర్వేపల్లి రిటైనింగ్ వాల్ లో 110 కోట్ల అవినీతి చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు దీనిపై కోర్టులో ఈరోజుకు కూడా పోరాటం చేస్తున్నామని గుర్తు చేశారు. అనిల్, ప్రసన్నను నెల్లూరు ప్రజలు చెప్పులతో కొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. త్వరలోనే జైలు జీవితం గడుపుతారని, చిప్పకూడు తింటారని జోస్యం చెప్పారు. అనిల్ కుమార్ యాదవ్ కు కర్ణాటకలో టికెట్ ఇస్తారని, ప్రసన్నకుమార్ రెడ్డికి తమిళనాడులో టికెట్ ఇస్తారని ఎద్దేవా చేశారు. వీరి నోటి దూల వల్లే మొన్న ఎలక్షన్స్లో వైసిపి పదికి పది సీట్లు కోల్పోయిందన్నారు. వీరి ప్రవర్తన ఇలాగే ఉంటే భవిష్యత్తులో జగన్‌మోహన్‌రెడ్డి 1 సీటుకే పరిమితం అవుతారన్నారు. కావున మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సిద్దు సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎల్సి రమణారెడ్డి, సాయి కృష్ణారెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు కనకేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం స్కూల్ - మార్కాపురం లో ఘనంగా నిర్వహించిన మెగాపేరెంట్స్ మీటింగ్ - 2.0

**మార్కాపురం జూలై 10 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం భాష్యం స్కూల్ నందు ప్రకాశం జోన్ 2. ఈవోపీ శ్రీకృష్ణ గణేష్ గారి సారధ్యంలో ప్రిన్సిపాల్ కే వి : నాగరాజు అధ్యక్షతన మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0ను నిర్వహించడం జరిగింది. అమ్మకు వందనం కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధికి దోహద పడేవిధంగా తల్లిదండ్రు లనుంచి సలహాలను, సూచనలను ఈ కార్యక్రమా ద్వారా తెలుసుకొని, తద్వారా ప్రతి అల్మా ఒక మొక్కను పంచిపెట్టే వినూత్న కార్యక్రమం నీ శ్రీకారం చుట్టడం జరిగింది - ఈ కాధాక్రమని 8. ఆటిల్ బొయ్స్ ఇన్చార్జ్ ని. హేయ సుధ , ఉపాధ్యాయులు మరియూ తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించి, తక్షన్ సాధన కోసం కృషి చేయాలని తెలియజేశారు.





అఖండ భూమి

శుక్రవారం 11-07-2025

# విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు ఎదుగుతారు : మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రత్యేక చొరవ...

బి.అర్.ఐ.జే. స్కూల్ ఘనంగా మెగా పేరెంట్స్ ,టీచర్స్ డే

ఆత్మీయ సమావేశం..






**చిలకలూరిపేట జూలై 10 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని స్థానిక పండరీపురంలో ఉన్న బి.అర్.ఐ.జే. స్కూల్ లో గురువారం నాడు మెగా పేరెంట్స్ డే ఆత్మీయ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గేరా నాగేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్ ,టీచర్స్,మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం తల్లిదండ్రులను పాఠశాలల్లో ఉపాధ్యాయులతో మధ్య సంబంధం బలోపేతం చేయడం కోసమని,అలాగే విద్యార్థులు యొక్క విద్యా,ప్రతిభ నైపుణ్యాలను తెలుసుకోవడానికి అని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుల్లో రాణించాలని, ఈ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తుందని విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సారధ్యంలో పట్టణంలో మున్సిపల్ పాఠశాలలు, జిల్లా పరిషత్ హై స్కూల్స్ లో కానివ్వండి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధన నెలకొనెల పాఠశాలలో సౌకర్యాలు, సదుపాయాలు కల్పించడం జరిగిందని, పేద ధనిక తారతమ్యం లేకుండా అందరికీ సమానంగా కార్పొరేట్ స్థాయిలో పేదల కుటుంబాల పిల్లలకు విద్య అందించాలని లక్ష్యంతో శాసనసభ్యులు వారు పాఠశాల ల అభివృద్ధికి ప్రత్యేకంగా చొరవ తీసుకోవడం జరుగుతుందని. విద్య ద్వారానే భవిష్యత్తు బాగుంటుందని విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు ఎదుగుతారని ఎంతో ముందు చూపుతో ఈ నియోజకవర్గంలో హాస్టల్స్ తో కూడిన ప్రభుత్వ పాఠశాలలను నియోజకవర్గ ప్రజలతో పాటుగా చుట్టుపక్కల నియోజకవర్గాల పిల్లలు కూడా చదువుకునే విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల, కేంద్రీయ విద్యాలయాలను నియోజవర్గంలో నలుమూలల ఏర్పాటు చేయడం జరిగిందని వారికి పేరెంట్స్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని . భవిష్యత్తు తరాల కోసం వారు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ముందు చూపుతో ఆయన ఏర్పాటుచేసిన పాఠశాలల ద్వారా ఎంతోమంది వారి జీవితాల్లో ఉన్నత స్థానాలు ఎదగాలని ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయునీలు, పిల్లల తల్లిదండ్రులు మున్సిపల్ చైర్మన్ కు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య ప్రముఖుల.మాజీ శాసన సభ్యులు డాక్టర్ కందిమళ్ళ జయమ్మ. వార్డు కౌన్సిలర్ రాయని హరిత.రోటరీ క్లబ్ మెంబర్ అలంగార్ మోహన్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ భారతి, సెక్రటరీ వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు తల్లికి వందనం కార్యక్రమం తో పాటు హాజరైన తల్లిదండ్రుల చేత ప్రతిజ్ఞ చేయించారు

# గురు పౌర్ణమిని పురస్కరించుకుని ఆలమూరు షిరిడి సాయిబాబా ఆలయం వద్ద ఘనంగా జరిగిన అన్నసమారాధన





**ఆలమూరు,జూలై 10 (అఖండ భూమి న్యూస్):** గురువారం నాడు గురు పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రం ఆలమూరులో మెయిన్ రోడ్ లో బస్టాండు సెంటర్ సమీపంలో ఉన్న షిర్డీ సాయిబాబా ఆలయానికి భక్తులు పోటెత్తారు. గురువారం నాడు గురుపౌర్ణమి రావడం వలన ఉదయం నుంచే ఆలయ అర్చకులు నరసింహాచార్యులు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు క్యూ లైన్ లో వేచి ఉండి సాయిబాబాను దర్శించుకున్నారు.ఈ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ దంపతులు బంధుమిత్రులతో విచ్చేసి ప్రత్యేక పూజలు చేయించుకున్నారు.అలాగే పెదపళ్ళ కో ఆపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ నెక్కంటి వెంకట్రాయుడు పుట్టిన రోజు సందర్భంగా వారి దంపతులు వచ్చి బాబా వారి సన్నిధిలో పూజలు చేయించుకున్నారు.అలాగే నిన్న గురువారం బాబా వారి ఆలయం వద్ద భారీ అన్నసమారాధన జరిగినది. ఈ అన్నసమారాధనకు సుమారు 6 వేల మంది వరకు విచ్చేసి బాబా వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ అన్న సమారాధన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ చల్లా ప్రభాకర రావు అధ్యక్షతన అత్యంత ఘనంగా జరిగినది.ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ షిరిడి సాయిబాబా ఎంతో మహిమ గల దేవుడని, షిరిడిలో ఉన్న బాబా వారి విగ్రహం, ఆలమూరులో ఉన్న బాబా వారి విగ్రహం ఒకే విధంగా ఉంటాయని, దేశంలో ఈ రెండే విగ్రహాలు ఒకే రకంగా, ఒకే విధంగా ఉండటం ప్రత్యేకం అని ఆయన అన్నారు. అలాగే భక్తులు ఇచ్చిన విరాళాలతోనే ఈ భారీ అన్నసమారాధన విజయవంతంగా జరిగినదని, దీనికి సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరున ఆలయకమిటీ తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు డాక్టర్ చల్లా అన్నారు. ఈ అన్నసమారాధన కార్యక్రమంలో ఆలయకమిటీ గౌరవ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు, కమిటీ సభ్యులు నార్కెడిమిల్లి వెంకన్నబాబు, రామానుజుల శేషగిరిరావు,చిలకమర్తి వాసు,ఎలుగుబంటి బూరయ్య,ఎలుగుబంటి సాయిబాబు,నార్గని సెంథిల్ కుమార్, కాలా అప్పారావు,శిరిగినీడి పట్టాభి,వెంపల సత్తిబాబు,తాకాసి ఏసు,చల్లా వెంకటేశ్వర్రావు, చల్లా సత్తిబాబు, చల్లా సూరిబాబు,కడియాల సాయిబాబు,తోరాటి శివ,తమ్మిరెడ్డి సత్యనారాయణ,సామంతుల నాని,వేలాది మంది భక్తజనులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు వినయం..విలువలతో కూడిన బోధనతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్ : ప్రత్తిపాటి

విద్యార్థుల భవిష్యత్ కోసమే ప్రభుత్వం తల్లికి వందనం,

మధ్యాహ్నభోజనం ప్రవేశపెట్టింది

గణపవరం జడ్పీ హైస్కూల్, శ్రీ శారదా హైస్కూల్లో పేరెంట్స్

టీచర్స్ మెగా మీట్ లో పాల్గొన్న ప్రత్తిపాటి.







**చిలకలూరిపేట జూలై 10 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదగాలన్న సదుద్దేశంతోనే కూటమిప్రభుత్వం రాష్ట్ర విద్యారంగాన్ని కొత్తపుంతలు తొక్కిస్తోందని, నూతన విద్యాప్రమాణాలతో విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. విద్య ఒక్కటే ముఖ్యం కాదని.. వినయం విలువలతో కూడిన బోధనతోనే విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గురువారం ఆయన నాదెండ్ల మండలం గణపవరం జడ్పీ హైస్కూల్, పట్టణంలోని శ్రీ శారదా జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన పేరెంట్స్ %-% టీచర్స్ మెగా మీట్ తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.

### విద్యార్థులు..తల్లిదండ్రులకు తల్లికివందనం గురించి వివరించిన ప్రత్తిపాటి

తొలుత గణపవరం జడ్పీ హైస్కూల్ కు వెళ్లిన ఆయన అక్కడ దాతల సహకారంతో రూ.35లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ప్రహారీ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థుల..తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశంపై ప్రభుత్వ పనితీరు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ చేపట్టిన సంస్కరణలపై చర్చించారు. తల్లికి వందనం సాయంపై తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ పథకం యొక్క లక్ష్యాన్ని వారికి వివరించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రధాన వేదికపై నుంచి విద్యార్థులు...తల్లిదండ్రులు... గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు.

### విద్యార్థుల్ని ఉన్నత స్థానాల్లో ఉండాలన్నదే లోకేశ్ లక్ష్యం

ఏపీ విద్యార్థులు విద్యతో పాటు ఇతర రంగాల్లో కూడా ఉన్నతంగా రాణించి, మంచి గుర్తింపు సాధించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్న సదాశయంతో లోకేశే విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. గురుపౌర్ణమి నాడు విద్యార్థులు.. గురువులు, తల్లిదండ్రుల్ని పూజించి వారి గొప్పతనం తెలుసుకోవాలన్న మంచి ఆలోచనతోనే లోకేశ్ ఈ కార్యక్రమం చేపట్టాడన్నారు.

### తల్లిదండ్రులు పడే కష్టాల్ని చూసే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టింది

తమ బిడ్డలకు మంచి భవిష్యత్ అందించాలనే సదుద్దేశంతో తల్లిదండ్రులు నాణ్యమైన విద్యకోసం వేలు..లక్షలు ఖర్చుచేస్తూ ఆర్థికంగా ఇబ్బందులపాలవుతున్నారని, వారి కష్టం గమనించే కూటమిప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన ప్రవేశపెట్టిందని ప్రత్తిపాటి తెలిపారు. తల్లిదండ్రుల ఆర్థిక సమస్యలకు కాస్త అయినా అండగా నిలవాలన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.13వేల ఆర్థిక సాయాన్ని తల్లులకు అందిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. బిడ్డల కడుపు నింపడం కోసం తల్లిదండ్రులు ఇబ్బందిపడకూడదని నాణ్యమైన భోజనాన్ని కూడా ప్రభుత్వమే అందిస్తోందన్నారు. విద్యార్థులందరూ తల్లిదండ్రుల కష్టంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలతో బాగా చదువుకొని పేరుప్రఖ్యాతులు పొందాలని ప్రత్తిపాటి సూచించారు. కేవలం గణపవరంలోని విద్యార్థులకే ప్రభుత్వం రూ.2,52,70,000లతల్లికి వందనం ఆర్థిక సాయం అందించిందని ప్రత్తిపాటి చెప్పారు. తాము చదువుకునే పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులున్నా విద్యార్థులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులు బాగా పాఠాలు చెప్పకపోయినా.. తాగునీరు, మరుగుదొడ్లు, భోజనంలో ఏమైనా సమస్యలున్నా వెంటనే స్థానిక ఎమ్మెల్యేనైన నాకో.. మండల, జిల్లాస్థాయి అధికారులకో తెలియచేయాలన్నారు.

## చింతలూరు శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయానికి భారీ విరాళం



**ఆలమూరు,జూలై 10(అఖండ భూమి న్యూస్):** చింతలూరు శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయానికి మండపేటకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ నాయకులు వంక సాయికుమార్ బాబు భారీ విరాళాన్ని అందజేశారు. ఆషాడ పౌర్ణమి సందర్భంగా గురువారం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న రాజగోపురాల నిర్మాణ పనుల నిమిత్తం రూ.5.50 లక్షలను విరాళంగా అందజేశారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం ఈ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో అల్లంరాజు రామకృష్ణమూర్తి, వైట్ల గంగరాజు, గన్ని వెంకట్రావు, వైట్ల శేషబాబు, గన్ని సూరిబాబు, బొబ్బా ఏసుప్రభాకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఆర్.లేబర్ కాలనీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ వేడుకలు





**జూలై 10 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఆర్.ఆర్. లేబర్ కాలనీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పాఠశాల.ప్రధానోపాధ్యాయులు కె. రవి అధ్యక్షతన సమావేశం జరిగింది... ముందుగా తల్లిదండ్రులకు రంగోలి,టగ్ ఆఫ్ ఫర్, లెమన్ స్పూన్ గేమ్స్ ఆడించడం జరిగింది..ఈ సమావేశంనకు ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామిక వేత్త విట్టా రమేష్ గారు హాజరై మాట్లాడుతూ మెగా టీచర్స్,టీచర్స్ మీటింగ్ ముఖ్య ఉద్దేశ్యం తల్లిదండ్రులను పాఠశాలల్లో ఉపాధ్యాయులతో మధ్య సంబంధం బలోపేతం చేయడం కోసమని,అలాగే విద్యార్థులు యొక్క విద్యా,ప్రతిభ నైపుణ్యాలను తెలుసుకోవడానికి అని తెలిపారు..పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రవి మాట్లాడుతూ పాఠశాలలో సౌకర్యాలు, సదుపాయాలు గురించి తెలియజేసారు.. తదనంతరం పిల్లలకి నిర్వహించిన వ్యాసరచన,వకృత్వ పోటీల్లో గెలుపొందిన ,పోటీల్లో గెలిచిన తల్లిదండ్రులకు బహుమతులు ప్రధానము చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ డి.కె. రాజు,వైస్ చైర్మన్ సుజాత ,ప్రజా ప్రతినిధులు ,దాతలు నాగరాజు స్వామి,పులిరాజు, మల్లికార్జున,వీరేంద్ర ,సుబ్రమణ్యం ఉపాధ్యాయులు జి.వీరచంద్ర యాదవ్,గిడ్డా రెడ్డి,శ్రీనివాసులు,రామకృష్ణ, శ్రీరాములు,నిర్మల,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు..

# బోగోలు మండల అభివృద్ధికి కృషి చేస్తా...

గౌరవరం నుంచి పాత బిట్రగుంట రోడ్డు నిర్మాణ పనులు చేపడతాం...

సాయిబాబా ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తాం...

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి...



**కావలి జూలై 10 (అఖండ భూమి న్యూస్):** బోగోలు మండలం, కొండ బిట్రగుంట అభివృద్ధికి కృషి చేస్తానని గౌరవరం నుంచి పాత బిట్రగుంట రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని శిరిడి సాయిబాబా ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చెప్పారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా బోగోలు మండలం కొండ బిట్రగుంటలో ద్వారకా నగర్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయానికి రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు తో కలిసి వెళ్లారు.ఈ సందర్భంగా శిరిడి సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కావలి బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టు పోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎద్దుల పందాల పోటీ ని ప్రారంభించారు.. అనంతరం వారు మాట్లాడుతూ పాత బిట్టగుంటలో శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక ఉత్సవాలు చేస్తున్న బిజెపి నేత బ్రహ్మానందానికి అభినందనలు తెలిపారు.. పాత బిట్రగుంట గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి గౌరవరం నుంచి పాత బిట్రగుంటకు రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా శిరిడి సాయిబాబా ఆలయానికి ఏ మౌలిక వసతులు కావలసిన అభివృద్ధి చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని చెప్పారు... ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న భక్తులు..

## రౌతుపాలెం గ్రామంలో గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ముద్రగడ గిరి





**ప్రత్తిపాడు జూలై 10 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలో గురు పౌర్ణమి సందర్భంగా సాయినాధుని ఆలయాలు భక్తులతో కిక్కిరి సాయి. సాయినాధుని పర్వదినం గురువారం కావడంతో భక్తులు ఉదయం నుండి ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలతో సాయినాధునికి పూజలు నిర్వహించారు. ప్రత్తిపాడు మండలం రౌతుపాలెం గ్రామంలో సాయినాధుని నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిబాబు మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి ఏడాది ఇటువంటి అన్నదాన కార్యక్రమాలను, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి నాని, జల్లిగంపల ప్రభాకర్, రామిశెట్టి వీర్రాజు, గొల్లపల్లి కాశీ విశ్వనాథ్, శిగిరెడ్డి శ్రీనివాస్ గుణ్ణం వెంకటరమణ నేదుళ్ళ శ్రీనివాస్, లొండ బాబులు, దేవర రమేష్ తదితరులు పాల్గొన్నారు

## వ్యక్తి జీవిత అభివృద్ధికి గురువుల ఆశీస్సులు అవసరం



**యర్రగొండపాలెం జూలై 10 (అఖండ భూమి న్యూస్):** గుండారపుఈశ్వర్ ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి గురువారం ఒంగోలులోని ఏకేవీకే కాలేజీ నందు గురు పౌర్ణమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సెగ్గంశ్రీనివాసరావు గారి యొక్క ఆధ్వర్యంలో సాహిత్య మరియు నాట్య రంగాలలో నిష్ణాతులైన వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. అదేవిధంగా అనంతరం ఒంగోలులోని వివిధ ఆశ్రమ పీఠాధిపతులను స్వామీజీలను ఘనంగా సన్మానించి వారి దగ్గర నుండి ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాకినేని అమర సింహం గారు బిజెపి నాయకులు పెరికే లక్ష్మణ్ గారు దండు శ్రీను గారు జయ రమాదేవి గారు జిల్లా కార్యదర్శి గుండారపు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి గుండారపు ఈశ్వర్ మాట్లాడుతూప్రతి వ్యక్తి జీవిత ప్రమాణాలు పెరగడానికి వ్యక్తి యొక్క వ్యక్తిత్వ వికాసానికి సమాజంలో మంచి స్థాయిలో ప్రయాణం చేయడానికి గురువులు దోహదపడతారని వారు సమాజం వికసించడానికి వ్యక్తుల యొక్క జీవన శైలి సన్మార్గంలో నడవడానికి గురువులు వారి యొక్క జ్ఞానం సమాజానికి దోహదపడుతుందని తెలిపారు

## మెగా పేరెంట్స్ సమావేశంలో పాల్గొన్న నేతలు




**కాట్రేనికోన జూలై 10 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి.మెగా పేరెంట్స్ సమావేశంలో పాల్గొన్న నేతలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న విద్యార్థులు,తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా గురువారం కాట్రేనికోన జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు కొల్లాటి సత్యవతి సత్యం,మండల జడ్పిటిసి నేల కిషోర్ కుమార్ హాజరై విద్యార్థులు తల్లిదండ్రులకు పలుసూచనలు తెలియజేశారు.విద్యార్థులు చదువు పట్ల ఎలా వుంటున్నారు,నడవడిక ఎలా ఉంటుంది,క్రమశిక్షణతో ఉన్నారా లేదా అనే విషయాలను ఎప్పటికప్పుడు పరిగణించాలని తల్లితండ్రులను కోరారు.విద్యార్థులను టీవీలకు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని అన్నారు.అనంతరం ప్రత్యేక అతిధిగా విచ్చేసిన కాట్రేనికోన మండల స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ ఐ)పి అవినాష్ మాట్లాడుతూ చుట్టా,సిగరెట్, బీడీ,పోగాకు,తంబాకు, గుట్కా, గంజాయి,డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండేటట్టు తల్లిదండ్రులు చూడాలనితెలిపారు.చిన్న వయసులో మోటార్ వాహనాలు ఇవ్వరాదని,ఒకవేళ తల్లిదండ్రులు ఇస్తే వారికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఆ విషయంలో తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలని సూచించారు.స్కూల్ నుండి ఇంటికి వచ్చే సమయంలో విద్యార్థులపట్ల ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే ఉపాధ్యాయులకు,పోలీసులుకు తల్లితండ్రులకు సమాచారం ఇవ్వాలని తెలియచేసారు.ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంబా,కూటమి నేతలు పి ఎస్ యన్ రాజు,మోకా బాలప్రసాద్, ఎస్ యమ్ సి చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**కాట్రేనికోన జూలై 10 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండల పరిధిలోని దొంతుకుర్రు గ్రామంలో వేంచేసి ఉన్న షిరిడి సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను. గురువారం వైభవంగా నిర్వహించారు,భక్తులతో కిటకిటలాడిన సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు,అలంకరణలు,అన్న సమారాధన నిర్వహించారు,వేకువ జాము నుండి సాయంత్రం వరకు సాయిబాబాకి ప్రత్యేక పూజలు చేశారు.షిర్డి సాయిబాబాకు గురుపౌర్ణమి సందర్భంగా అన్న సమారాధన కమిటీ సభ్యులు అధర్వంలో భక్తులకు అన్నదానం చేశారు.ఈ పూజా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు ఆలయానికి పచ్చని తోరణాలతో విద్యుత్ కాంతులతో అలంకరణ చేశారు.

అఖండ భూమి

శుక్రవారం 11-07-2025

## రేపటి మన దేశ భవిష్యత్ నేటి విద్యార్థులదే: మాజీ కార్పొరేటర్ బల్ల పల్లవి.







**అనంతపురం ( ఎబి నెట్వర్క్) జూలై 10 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం పట్టణ స్థానిక హమాలీ కాలనీ లో గల డా:బి.ఆర్.అంబేద్కర్ మోడల్ ప్రాథమిక పాఠశాల అనంతపురంలో జరిగిన మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ లో సందడి చేసిన మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి.. కార్యక్రమం అధ్యాంతం స్కూల్ పిల్లల తో మమేకం అయిపోయి వారి ని ఆప్యాయంగా కొత్త యూనిఫామ్ గురుంచి మధ్యాహ్న భోజన నాణ్యత గురుంచి వారి భవిష్యత్ ప్రణాళికలు ఇష్టాలు గురించి సమాధానలు రాబట్టారు.. వారి భవిష్యత్ కోసం ప్రభుత్వం చేస్తున్నా కృషి విద్య శాఖ మంత్రి గా నారా లోకేష్ గురుంచి వివరించారు. కార్యక్రమం లో స్కూల్ సిబ్బంది.. తెలుగు దేశం మహిళ నాయకురాలు బత్తిని లక్ష్మి .బోయ ఆదినారాయణ. రంగనాయకులు. శేషు. లక్ష్మిదేవి. అంగన్వాడీ టీచర్ లు విద్యార్థులు ఉత్సహం గా పాలుపంచుకొన్నారు..

## పాఠశాలల సమీపంలోని పాన్ షాప్ లలో పోలీసులు తని ఖీలు



**శంఖవరం: జూలై 10 (అఖండ భూమి న్యూస్):** శంఖవరం మండలంలోని కత్తిపూడి అన్నవరం ప్రభుత్వ పాఠశాలల సమీపంలో నిర్వహిస్తున్న పాన్ షాపులను అన్నవరం ఎస్ఐ శ్రీ హరిబాబు ఈగల్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు అన్నవరం పోలీసులు మరియు ఈగల్ డిపార్ట్మెంట్ చేపట్టిన తనిఖీల్లో ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను పట్టుకుని, సిఓటిపిఏ చట్టం ప్రకారం 11 మంది పాన్ షాప్ యజమానులకు 200 రూపాయలు చొప్పున అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా అన్నవరం ఎస్ఐ శ్రీహరిబాబు మాట్లాడుతూ విద్యాసంస్థల చుట్టూ ప్రక్కల నిర్వహించే పాన్ షాప్ లలో మద్యం, డ్రగ్స్, గంజాయి తదితర నిషేధిత వస్తువులు అమ్మినట్లు తెలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## షిర్డీ సాయినాథుని ఆలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 10 (అఖండ భూమి న్యూస్):** సింగవరం షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వ్యాస జయంతి సందర్భంగా నిర్వహించే గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా సాయిబాబా ఆలయంలో వేకువజామునుండే ప్రత్యేక పూజ అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయినాధునికి ఆలయ ప్రధాన అర్చకులు డి శ్రీరామచంద్రమూర్తి శర్మ, అర్చకులు సత్యానంద శర్మల ఆధ్వర్యంలో పాలాభిషేకం పలు రకాల పూలతో పూలాభిషేకాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయినాధునికి పల్లకి సేవ, పల్లకి ఊరేగింపు కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జలుమూరి నాగేశ్వరరావు, భద్రం, వెంకటేశ్వర్లు తదితర పలువురు పాల్గొన్నారు.

## నేడు బానాదిలో ఇంటింటికి టిడిపి కార్యక్రమం

మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు.



**వేపాడ జూలై 10 (అఖండ భూమి న్యూస్):** మండలంలో ని బానాది గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు గుంప వెంకటరావు తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు రంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమంలో వేపాడ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అల్లిపూడి లో ఘనంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0.



**కోటనందూరు. జూలై 10 (అఖండ భూమి న్యూస్):** తుని నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ యనమల దివ్య గారి ఆదేశాల మేరకు అల్లిపూడిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యారంగాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పలువురు నాయకులు, సామాజిక కార్యకర్తలు హాజరయ్యారు. తొలుత ఈ కార్యక్రమాన్ని మండల టిడిపి నాయకులు అంకంరెడ్డి బుల్లిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయవాది కొంద్రు కళ్యాణ్ మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 తో విద్యార్థులు భవిష్యత్తు తేజోమయమవుతుందని అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ లో విద్యాభివృద్ధికి చరిత్రలో ఈ కార్యక్రమం మూల స్తంభంగా నిలుస్తుందని న్యాయవాది కళ్యాణ్ అన్నారు. ప్రైవేట్ స్కూల్ విద్యకు ధీటుగా ప్రభుత్వ స్కూల్ విద్యను అభివృద్ధి పరచడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. స్కూల్ చైర్మన్ మారే సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి వర్తింపజేయటం, సన్న బియ్యం అందించడం గొప్ప విషయమని అన్నారు.అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిపై ఉపాధ్యాయుల నుంచి సమాచారం పొందారు. మౌలిక సదుపాయాలును గూర్చి చర్చించారు. ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమాన్ని పండగ వాతావరణం తో ఘనంగా నిర్వహించారు. పలువురు తల్లిదండ్రులు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తరిపే నూకలమ్మ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంకంరెడ్డి గోపి, చింతకాయల కొండబాబు, చిటికెల సత్తిబాబు, చింతకాయల సురేష్ కుమార్, చిట్టుమురి జమీలు, నెమ్మది సత్యనారాయణ, దుత్తర్తి మరిణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకంపల్లి సొసైటీ నూతన చైర్మన్ పాలకుర్తి ఆదినారాయణ







**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 10 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం నాయకంపల్లి సొసైటీ చైర్మన్ గా పాలకుర్తి ఆదినారాయణ నియమితులయ్యారు. జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేటశాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్న పాలకుర్తి ఆదినారాయణ నాయకంపల్లి సొసైటీ త్రిసభ్య కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన కుంచే రామకృష్ణ (సూరంపాలెం) బొక్కం సత్యనారాయణ(యల్లమిల్లి)ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీల ఆధ్వర్యంలో సొసైటీలు మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. ఆదినారాయణ మాట్లాడుతూ నాయకంపల్లి సొసైటీ చైర్మన్ గా మళ్లీ అవకాశం కల్పించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నాయకంపల్లి సొసైటీని వారి సహకారంతో మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు సొసైటీ ద్వారా లభించే రాయితీలు అందిస్తూ వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. సొసైటీ చైర్మన్ గా నియమితులైన పాలకుర్తి ఆదినారాయణకి పలువురు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుంచె రాజా, పాలకుర్తి వీరభద్రరావు, మల్లి రెడ్డి వీరభద్ర చౌదరి, గోలికొండలరావు, మాసిన సత్యనారాయణ, పాలకుర్తి సురేష్ కుమార్, పాలకుర్తి లక్ష్మీపతిరావు, ఉండవల్లి చందు, పోలిన ఆంజనేయులు, పోతుల దుర్గారావు, ఈదుపుగంటి ఉప్పరయ్య, పాలకుర్తి సత్యనారాయణ, ఈ గంగాధర్ చౌదరి, పెనుమర్తి భాస్కరరావు, బిక్కిన వెంకటరమణ, ముత్యాల భాస్కర్ రావు, అల్లం గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ డే ఆత్మీయ సమావేశం





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 10 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో జూలై 10 గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేరెంట్స్ డే సందర్భంగా నాతవరం మోడల్ ప్రైమరీ స్కూల్లో మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థులు సమక్షంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాతవరం మండల తాసిల్దార్ ఏ వేణుగోపాల్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కొరకు తల్లిదండ్రులు చదవడం రాయడం నేర్పించాలని బడికి పిల్లలను తల్లిదండ్రులు శ్రద్ధ వహించి పంపించాలని పిల్లలను అసాంఘిక కార్యక్రమాలకు వెళ్లకుండా చూసే బాధ్యత తల్లిదండ్రుల పైన ఎంతైనా ఉందని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థుల సహకారం తీసుకొని పిల్లలు చదువుకునే శ్రద్ధ వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చు సర్వేపల్లి రాధాకృష్ణ విద్య మిత్ర ద్వారా చదువుకుని పిల్లలకు పుస్తకాలు స్కూల్ బ్యాగులు యూనిఫామ్ తదితర వస్తువులన్నీ కూడా ప్రభుత్వమే సమకూరుస్తూ పిల్లలు సౌకర్యార్థం తల్లికి వందనం ద్వారా ఆర్థిక సహాయం కూడా చేస్తుందని వీటిని పిల్లలు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని పిల్లలు బంగారు భవిష్యత్తుకు తోడ్పడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం కే మృదుభాషిని చైర్మన్ పోలవరపు నాగేశ్వరరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ చిటికెల శ్రీనివాస్ హెచ్ ఎం కుంద్రపు సత్యనారాయణ మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతల విజయ్ కుమార్ మాజీ ఎంపీటీసీలు అప్పి రెడ్డి మాణిక్యం బంగారు సూరిబాబు తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ జడ్పిటిసి కాపారపు అప్పలనరస సర్పంచ్ గొలగాన రాణి తాండవ టి సి నంబర్ పారుపల్లి దాసు రాష్ట్ర మాజీ పామ్ ఆయిల్ కార్పొరేషన్ డైరెక్టర్ పైల పోతురాజు శెట్టి లక్ష్మణమూర్తి పైల సూరిబాబు శెట్టి గోపి చింతకాయల శ్రీను జి రెడ్డి రాజబాబు శెట్టి సత్యనారాయణ కరక రేణుక ఎంఈఓ 2 కామిరెడ్డి వరహాలు బాబు స్కూలు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొలుగొండ మండలంలో ఘనంగా మెగా పేరెంట్స్-టీచర్ మీట్ 2.0



**గొలుగొండ జూలై 10 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం వ్యాప్తంగా మెగా పేరెంట్స్-టీచర్ మీట్ 2.0 కార్యక్రమం గురువారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ ఆత్మీయ సమావేశం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక నాయకుల సమక్షంలో ఉత్సవ వాతావరణంలో నిర్వహించబడింది. ఏ.ఎల్. పురం హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్యఅతిథిగా పాల్గొని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో 67 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేశారు. ఈ పథకం విద్యార్థుల భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దడానికి దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులకు మొబైల్ ఫోన్లు ఇవ్వొద్దని సూచిస్తూ, స్పీకర్ ఆయన్నపాత్రుడు, కొంతమంది తల్లిదండ్రులకు సెల్‌ఫోన్ వాడడం రాకపోవచ్చు, కానీ విద్యార్థులు మాత్రం దానిని అత్యంత నైపుణ్యంతో ఉపయోగిస్తున్నారు. ఇది వారి చదువుపై దృష్టిని మళ్లించే అవకాశం ఉంది. అందుకే తల్లిదండ్రులు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సలహా ఇచ్చారు. అలాగే పాఠశాల కమిటీలు మరియు స్థానిక నాయకులు నెలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి, విద్యార్థుల పురోగతి మరియు పాఠశాల అభివృద్ధిపై చర్చించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తమల్లంపేటలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన సూర్యచంద్ర,సర్పంచ్ లోచల సుజాత,పప్పుశెట్టిపాలెంలో సర్పంచ్ మాకిరెడ్డి లక్ష్మి, పాతమల్లంపేటలో సర్పంచ్ గెద్దం ఆదిలక్ష్మి ఆనంద్,గుండుపాలలో సర్పంచ్ జె.రాజు,జడ్పీహెచ్ఎస్ గుండుపాల ఎస్ఎంసీ చైర్మన్ ఎం.అప్పారావు, ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీరామమూర్తి, ఉపాధ్యాయుడు ఆర్.ప్రకాష్‌రావు, గ్రామ పెద్దలు, దాతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల పురోగతి నివేదికలు తల్లిదండ్రులకు అందజేయడంతో పాటు, వారి అభిప్రాయాలు,సూచనలు సేకరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయాన్ని మరింత పటిష్ఠం చేసింది.

# మెగా పి.టి.ఎం 2.0 కార్యక్రమాలకు విశేష స్పందన.



విద్యార్థుల భవిష్యత్ కు తల్లిదండ్రులు బాధ్యత వహించాలి.

**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూలై 10 (అఖండ భూమి న్యూస్):** ప్రాథమిక స్థాయి నుండీ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తూ అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగ పర్చుకుంటూ ఉపాధ్యాయులపైనే కాకుండా పిల్లల పట్ల తల్లిదండ్రులు తమ భాధ్యత వహించాలని పేద మాకవరం ప్రధానోపాధ్యాయులు ఎస్. సంధ్య, కొమ్మిక హెచ్ ఎం ధరిశీ సత్యనారాయణ లు అన్నారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 2.0ఆత్మీయ కలయిక సమావేశాల కార్యక్రమంలో భాగంగా గురువారం పేద మాకవరం, కొమ్మిక ఆశ్రమ బాలికల పాఠశాలల్లో మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాలకు విశేష స్పందన లభించింది.ఈ ఆత్మీయ సమావేశంలో హెచ్ ఏం సంధ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు విద్య కు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రాథమిక దశ నుంచే అభివృద్ధి చేస్తున్నారన్నారు. పాఠశాలల్లో పిల్లల చదువు, ఆరోగ్యం ఏలా ఉందో, తెలుసుకునేందుకు నెలకు ఒక సరైన తల్లిదండ్రులు తమ పిల్లలు చదివే పాఠశాలలను సందర్శించాలని అన్నారు. పిల్లల భవిష్యత్ పట్ల తగిన భాధ్యత వహించాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య నందిస్తున్నారని అలాంటి పిల్లలను శెలవులకు వచ్చిన వారికి ఇంటి పనులు చెప్పక చదువు పట్ల శ్రద్ధ ఉండేలా చూడాలన్నారు.అలాగే సెలవులకు ఇంటికి వచ్చిన పిల్లలను ముగియగానే తిరిగి బడులకు పంపించాలని తెలిపారు. పిల్లల పట్ల ఏమైనా సమస్యలు ఉంటే తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి తెలియజేయాలని హెచ్ ఎం లు సంధ్య, సత్యనారాయణ లుసూచించారు.అలాగే వై ఎన్ పాకల, లో హెచ్ ఏం గీతాంజలి, రావణపల్లి లో హెచ్ ఏం మృదుభాషిణి, చిట్టింపాడు లో హెచ్ ఏం సత్యనారాయణ, డౌనూరు లో హెచ్ ఏం రవికుమార్, సి హెచ్ స్కూల్ బాయ్స్ ఒన్ లో హెచ్ ఏం సి హెచ్ శ్రీనివాసరావు, బాయ్స్ టూ లో హెచ్ ఏం దట్టెం మురళీకృష్ణ, ఆధ్వర్యంలో నిర్వహించారు.

## టీడీపీ మండల కమిటీ ఎన్నిక కొయ్యూరు లోనే నిర్వహించాలి.

మూడు వర్గాల టీడీపీ నాయకుల ఉమ్మడి తీర్మానం.



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 10 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం మండల టీడీపీ బాడి (కమిటీ )ఎన్నిక మండల కేంద్రమైన కొయ్యూరు లోనే నిర్వహించాలని అలా కాకుండా నియోజక వర్గ కేంద్రంలో నిర్వహిస్తే మేమంతా సహకరించలేమని కొయ్యూరు మండల టీడీపీ పార్టీ అన్నీ వర్గాల నాయకులు,కార్యకర్తలు తీర్మానించారు. ఈ మేరకు కొన్నాళ్లుగా స్తభిత గా ఉంటూ మూడు వర్గాలుగా ఉంటూ వచ్చిన టీడీపీ నాయకులంతా ఏకస్తులై ఒక ఏకాభిప్రాయానికి వచ్చినట్టు ప్రకటించారు.ఈ మేరకు టీడీపీ పార్టీ నాయకులంతా గురువారం నిర్వహించిన అన్నీ వర్గాల నాయకులైన మాజీ ఎంపీపీ కోలిసింగి సత్యనారాయణ (టీడీపీ ) పార్టీ జిల్లా సీనియర్ నాయకులు అనిశెట్టి చిరంజీవి, రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు లోతా భీమరాజు, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు కొర్రు రామ్మూర్తి, మాజీ జడ్పీటీసీ గాడి శ్రీరామ్మూర్తి,సీనియర్ నాయకులు కాకూరు చంద్రరావు, మాజీ జిసిసి డైరక్టర్ ద్దుచ్చరి చిట్టిబాబు, శ్రీరాములు,సాంభశివరావు, రమాదేవి, గోవింద్ తో పాటు కార్యకర్తలు ఏకగ్రీవంగా తిర్మనిచ్చినట్టు ప్రకటించారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కొలిసింగి సత్యనారాయణ మాట్లాడుతూ ఐదేళ్ళ పాటు పార్టీ అధికారం లేని రోజులతో పాటు, పార్టీ అధికారంలోకి వచ్చినా ఇన్నాళ్లుగా ఉండి మేమంతా మండల స్థాయిలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా, వర్గాలుగా ఉన్నప్పటికీ పార్టీ బలోపేతానికి పనిచేశామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని సంస్కృతి తెచ్చి తామందరిని పక్కనపెట్టి మండల కేంద్రంలో జరపాలసింది పోయి ఈ మండల కమిటీ బాడి ఎన్నిక ఎక్కడో.. నిర్వహించడం పద్ధతిగా లేదంటూ ఈ రోజు నిర్వహించిన మూడు వర్గాల టీడీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ మండలంలో టీడీపీ పార్టీ కమిటీ ఎన్నిక షెడ్యూల్ ప్రకారం ఇక్కడే (కొయ్యూరులోనే ) జరగాలని తీర్మానం చేసినట్టు ఆయా నాయకులు ప్రకటించారు. ఇదే విషయాన్ని మండల ఎన్నిక నిర్వహించే పార్టీ అబ్జర్వేటర్ కు విన్నవించినట్టు ఈ సమావేశంలో పాల్గొన్న టిడిపి ముఖ్య నాయకులు తెలిపారు. అలాగే మండలంలో ఉన్న 33 పంచాయితీల గ్రామ కమిటీల మిగిలి పెండింగ్ లో ఈ సంస్థగత ఎన్నికలను జరపాలని అభర్వర్ కు తెలియజేసినట్లు టీడీపీ నాయకులంతా ప్రకటించారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

జడ్పీహెచ్ హైస్కూ పుల్లలచెరువుల్లో ఘనంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ 2.0





**పుల్లలచెరువు జూలై 10 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు జిల్లా పరిషత్ జడ్పీహెచ్ స్కూల్లో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు అబ్బురపరిచాయి. విద్యార్థులతో స్ఫూర్తిని నింపేలా సాగిన వేడుకల్లో పాల్గొన్న తల్లిదండ్రులు సమావేశం నిర్వహణ పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తుంది అని..మంచి నాణ్యమైన విద్యను అందిస్తుంది అని పిల్లలకు యూనిఫామ్, షూస్, బెల్ట్స్, ఇవ్వడం జరిగింది అని తెలిపారు. చదువుకష్టం తో కాకుండా ఇష్టం తో చదివి పాఠశాల కు, తల్లి తండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి అని అన్నారు. పిల్లలు చదువు పై దృష్టి పెట్టి చదివి తమలక్ష్యంవైపు అడుగులు వేయాలి అని పిల్లల తల్లి తండ్రులు తమ పిల్లల పై దృష్టి పెట్టాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొచ్చిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థను ఇతర రాష్ట్రా లకంటే మెరుగైన దిశగా ఉండడానికి అడుగులు వేస్తున్నారని, అందుకు తగ్గ అన్ని కార్యాచరణ రూపొందించారని ప్రజలందరూ కూడా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు.. కళాశాలలో కూడా విద్యార్థులకు డొక్కా సీతమ్మ పథకం కింద నాణ్యమైన భోజనం ఇతర వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్పీహెచ్ హై స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది,విద్యార్థులు, వారి తల్లి తండ్రులు కూటమి ప్రభుత్వం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ఎంపీపీ, స్కూల్ చైర్మన్ దొంతా కిరణ్ గౌడ్



యర్రగొండపాలెం జూలై 10 (అఖండ భూమి న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని రెయిన్బో ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన పేరెంట్స్ మీట్ సందడిగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ, స్కూల్ చైర్మన్ దొంతా కిరణ్ గౌడ్, ఎంఈఓ పి అంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను కేవలం పాఠశాలకు పంపడం మాత్రమే కాకుండా వారి చదువుపై రోజూ దృష్టి సారించాలని సూచించారు.నేటి సమాజంలో పోటీ తత్వం పెరుగుతోంది. చదువులో మంచి ప్రతిభ కనబరిచేందుకు పిల్లలపై అనునిత్యం శ్రద్ధ అవసరం. చదువు మాత్రమే కాకుండా, వారి ప్రవర్తన, మానసిక స్థితి, సమయపాలనపై కూడా గమనించాలని స్పష్టంగా చెప్పారు. అలాగే విద్యార్థులు మితిమీరిన మొబైల్ వాడకం, టీవీ అలవాట్లలో గడిపే సమయం తగ్గించి పాఠ్యేతర అంశాలలో కూడా భాగస్వాములవ్వాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల విజయాలను కేవలం గుర్తింపు కోణంలో కాకుండా ప్రేరణ కోణంలో చూడాలని సూచించారు. పిల్లలు చదువులో ముందుండాలంటే వారి వెనుక తల్లిదండ్రుల నిబద్ధత ఉండాలి. మంచి పాఠశాలలు ఎన్నుకున్న తరువాత పిల్లల విద్యా పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవడం, ఉపాధ్యాయులతో సంభాషించడం అవసరమని అన్నారు. ఎంఈఓ పి ఆంజనేయులు మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో విద్యార్థుల్లో మార్గదర్శకత కల్పించాలి. పాఠశాలల్లో అందుతున్న విద్యాసామగ్రి, సౌకర్యాలు ఎంతటి నాణ్యత కలిగి ఉన్నా, తల్లితండ్రుల సహకారం లేకపోతే పూర్తిస్థాయి ఫలితాలు రావని అన్నారు. అనంతరం తల్లిదండ్రులకు పలు క్రీడా పోటీలు, నిర్వహించారు. గెలపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో, కరస్పాండెంట్ దొంతా కిశోర్ గౌడ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి దేశంలిభవిష్యత్తు

తల్లిదండ్రులు పాఠశాలలు నెలకొకసారి రావాలి

పుల్లలచెరువుకస్తూర్బా లిగాంధీపాఠశాల

ప్రిన్సిపల్ లిల్లీప్రకాష్ వాణ





**పుల్లలచెరువు జూలై 10 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థిని. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దండి చదువు సంధ్యలతో పాటు సంస్కారం ముఖ్యం టెక్నాలజీని సద్వినియోగం చేసుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి భవి పౌరుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కాదు తల్లి తండ్రులు కూడా శ్రద్ధ చూపాలి. ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం %ఉ% జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి స్కూల్ చైర్మన్ ఆరే వెంకట్రావు ఆధ్వర్యంలో పండుగ వాతావరణం లో మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0 కు ముఖ్య అతిథిగా స్కూల్ చైర్మన్ వెంకట్రావు మండల విద్యాశాఖ అధికారిని ఇందిరా ప్రసాద్,, మండల స్పెషల్ ఆఫీసర్ వరలక్ష్మి,, కూటమి నాయకులు హాజరయ్యారు విద్యార్థుల పట్ల తమకెంత బాధ్యత ఉంటుందో తల్లిదండ్రులకు అంతే బాధ్యత కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత శిఖరాలకు విద్యార్థులు చేరుకుంటారని కస్తూర్బా గాంధీ ప్రధానోపాధ్యాయురాలు లిల్లీ ప్రకాష్ వాణి అభిప్రాయపడ్డారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం 2.0 ను గురువారం కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు. ప్రతి విద్యార్థిని వారి తల్లిదండ్రులు వద్దకు చేర్చి పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు . వారి నడవడిక ఆరోగ్యం అనే విషయాలపై కూలం కోసంగా తల్లిదండ్రులకు ఆయా క్లాస్ ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం తల్లిదండ్రుల్లో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు లిల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ రేయింబగళ్లు విద్యార్థుల అభివృద్ధికై కృషి చేస్తున్నామని విభజించారు. విద్యార్థులు కూడా అదే రీతిలో చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పుడే చదివిన పాఠశాలకు పుట్టు పెరిగిన ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకు వస్తారని విద్యార్థులకు హితబోధ చేశారు. ముఖ్యంగా పాఠశాలల్లో చదివే విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సదుద్దేశంతో ప్రభుత్వము తల్లికి వందనం పేరుతో డబ్బులను తల్లులు ఖాతాల్లో జమ చేస్తూ ప్రోత్సహిస్తున్నారని వివరించారు. ఈ విద్యా సంవత్సరానికి 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులు దాటిన ప్రతి విద్యార్థికి 20వేల రూపాయలు తల్లుల ఖాతాల్లో వేసేందుకు ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారని తెలిపారు. దీంతో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను క్షుణ్ణంగా అభ్యసించి మంచి నడవడిక తో క్రమశిక్షణతో కూడిన విద్యను పొందాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు అనంతరం సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన తల్లిదండ్రులకు పాఠశాల ప్రాంగణంలోని భోజన సదుపాయం ఏర్పాటు చేశారు దీంతో పాఠశాల ప్రాంగణమంతా సందడి వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ తో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు అడుగులు





- విద్యార్థులను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు.. ఉపాధ్యాయులకు సమాన బాధ్యత
- పేరెంట్స్, టీచర్స్ మీటింగుల ప్రధాన ఉద్దేశం అదే
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- బిఈఎం స్కూల్లో రూ. 5 లక్షలతో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

**రాజమహేంద్రవరం జూలై 10 (అఖండ భూమి న్యూస్):** విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్న కూటమి ప్రభుత్వం విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు అడుగులు వేయిస్తోందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. గురువారం నగరంలోని మున్సిపల్ పాఠశాలల్లో జరిగిన పేరెంట్స్ టీచర్స్ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం నగర్ రౌండ్ పార్కు వద్ద ఉన్న సుంకర భాస్కరరావు మున్సిపల్ స్కూల్లో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో బలవర్ధకమైన పదార్థాలు ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆలోచనలు చాలా గొప్పగా ఉన్నాయని, మధ్యాహ్నం భోజనం పథకాన్ని డొక్కా సీతమ్మ పేరున అమలు చేస్తున్నారని, యూనిఫాం కిట్లను సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీద విద్యార్థులకు అందచేస్తున్నారని ఆయన చెప్పారు. గత వైసీపీ పాలనలో అన్నీ జగన్ పేరున ఉండేవని ఆయన విమర్శించారు. భావిభారత పౌరులైన్క విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగుల ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బలమైన బంధాన్ని ఏర్పరచి, విద్యార్థుల విద్యా ప్రగతికి, పాఠశాలల అభివృద్ధికి ఉమ్మడిగా కృషి చేయడమేనని ఆయన చెప్పారు. పిల్లల విద్యాపరమైన, సామాజిక సమస్యలను పరిష్కరించడానికి ఇది ఒక వేదిక అని ఆయన పేర్కొన్నారు. పిల్లల విద్యా పురోగతి పిల్లల మార్కులు, పరీక్ష ఫలితాలు, అకడమిక్ పనితీరు గురించి ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చిస్తారని దీనివల్ల ఉపాధ్యాయుల బాధ్యతను తల్లిదండ్రులు కూడా కొంతవరకు పంచుకున్నట్లవుతుందని ఆయన అన్నారు. పిల్లల స్నేహ సంబంధాలు, ఇతరులతో ఎలా మెలగుతున్నారు, సామాజికంగా ఎలా అభివృద్ధి చెందుతున్నారు వంటి విషయాలపై చర్చిస్తారని ఆయన చెప్పారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లల అభివృద్ధికి పరస్పరం సహకరించుకోవడం వల్ల ఉపాధ్యాయులపై భారం తగ్గుతుందని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో కలిసి ఎలా పని చేయాలనే దానిపై చర్చిస్తారని, అవసరమైతే, పిల్లల కోసం ప్రత్యేక సహాయక కార్యక్రమాలు లేదా శిక్షణల గురించి చర్చిస్తారని, పిల్లల చదువులో పురోగతి ఎలా ఉంది, తరగతి గదిలో పిల్లల ప్రవర్తన ఎలా ఉంది, పిల్లల బలాలు బలహీనతలు ఏమిటి, పిల్లల సామాజిక నైపుణ్యాలు ఎలా ఉన్నాయి, ఏమైనా ప్రత్యేక సహాయం అవసరమా అనేది కూడా ఈ సమావేశాల్లో చర్చించడం వల్ల విద్యార్థుల ఉన్నతికి దోహదపడినట్లవుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. తొలుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు 42వ డివిజన్ మున్సిపల్ కాలనీలోని బిఈఎం స్కూలులో భవానీ చారిటబుల్ ట్రస్టు, పరమేష్ బయోటెక్ సంయుక్త ఆధ్వర్యంలో రూ. 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. అలాగే చున్నిలాల్ జాజు మున్సిపల్ స్కూలు, టౌన్ ఉన్నత పాఠశాల, లాలాచెరువు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్స్ టీచర్స్ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాశాలల్లో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులను సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, బుడ్డిగ రవి, మరుకుర్తి రవి యాదవ్, ఆయా డివిజన్ కమిటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల తో జీవన ప్రమాణాలు దివాలా రిలే దీక్షలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీకే

విశ్వేశ్వర రెడ్డి ఆరోపణ





**రాజమహేంద్రవరం జూలై 10 (అఖండ భూమి న్యూస్):** ఇళ్ళకు, వ్యాపార సముదాయాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల ను బిగించి , కరెంటు బిల్లులు వసూలు చేయడం అనేది ప్రజల జీవన ప్రమాణాలను దివాలా తీస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల ను వ్యతిరేకిస్తూ స్థానిక గోదావరి గట్టు విద్యుత్ శాఖ ఎస్.ఈ కార్యాలయం ఎదుట గురువారం నిరవధిక రిలే నిరహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీకే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ మాదిరిగా విద్యుత్ వినియోగదారులు ముందస్తుగా రీచార్జ్ చేసుకోవాలనే విధానం చాలా ప్రమాదకరమని ఆరోపించారు. ఈ ప్రక్రియలో ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఒక్కో రేటు నిర్ణయించారని, ఇది ప్రజలను దోపిడీ చేయడమేనని ఆయన వ్యాఖ్యానించారు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడం తక్షణం ఆపాలని, ఆదాని సంస్థ తో చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని తక్షణం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ పార్లమెంటు సభ్యులు జీవీ హర్షకుమార్ దీక్ష శిబిరాన్ని ప్రారంభించి సంఘీభావం తెలిపారు. మాజీ పార్లమెంటు సభ్యులు ఉండవల్లి అరుణ్ కుమార్, సి.పి.ఎం. పార్టీ తరపున టీ. మధు, సి.పి.ఐ. పార్టీ నుండి టి.అరుణ్, బి.పవన్, పోలిన వెంకటేశ్వరరావు, బి.వి.పూర్ణిమ రాజు, ఐ.సుబ్రహ్మణ్యం, రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు అశోక్ కుమార్ జైన్, అఖిలపక్ష నాయకులు మాదిరాజు శ్రీనివాస్, దేశి రెడ్డి బలరామ నాయుడు, పేపర్ మిల్లు విశ్రాంత అధికారుల సంఘం ప్రతినిధులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు .ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, పీసీసీ జనరల్ సెక్రటరీ అరిగెల అరుణ కుమారి, కాంగ్రెస్ పార్టీ రాజానగరం మండలం కో ఆర్డినేటర్ వై.శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ వడయార్, పీసీసీ నాయకుడు బెజవాడ రంగారావు, ఐఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు జేటీ రామారావు, కాంగ్రెస్ నేతలు, అనుబంధ విభాగాల నాయకులు కె.పట్టాభి, యాళ్ళ వీరభద్రరావు, సబ్బెళ్ళ విజయ దుర్గా రెడ్డి, పోలుమాటి తేజ, శ్రీరామ్, ముప్పిడి శ్రీనివాస్, కిషోర్ జైన్, బత్తిన చంద్ర రావు, దోసపాటి సత్య ప్రసాద్, పిల్లా శు భాకర రావు, దాడి వెంకట రమణ, దయ్యాల రాజు, బొనిగే రాంబాబు, బుద్ధన లక్ష్మణ రావు,గరగ శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.





# పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులదే

-ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గురువారం ఆర్మూర్ నియోజకవర్గంలో పర్యటించారు. మాక్లూర్ మండలంలో పర్యటించి మదనపల్లి గ్రామంలో బోర్వెల్ పనులను ప్రారంభించారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలను నాటి గ్రామంలోని సమస్యలపై ఇంచార్జ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సుప్రియను అడిగి తెలుసుకున్నారు. మాక్లూర్ లోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్షను నిర్వహించి పలు సూచనలు చేశారు. కబ్జా అయిన భూములను గుర్తించాలని, బఫర్ జోన్లలో నిర్మాణాలకు అనుమతి ఇవ్వద్దని, ఇరిగేషన్ భూములను వెలికితీయాలన్నారు, ఎలాంటి కబ్జాలు జరగకుండా చూసే బాధ్యత అధికారులు దేనని, ఇందిరమ్మ లబ్ధిదారులు ఎందుకు ఇళ్ల నిర్మానం చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే లబ్ధిదారులకు సహకరించి, ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రైనేజీలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా గ్రామస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని సూచించారు. అక్రమ మైనింగ్ జరగకుండా నిరంతరం పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు నిఘా పెట్టి, సమన్వయంతో పని చేయాలని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూసే బాధ్యత అధికారుల దేనని అన్నారు.

# వైయస్సార్సీపి విస్తృతస్థాయి సమావేశంలో బాబు ష్యూరిటీ -మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న ముదునూరి





**ప్రత్తిపాడు జూలై 10 (అఖండ భూమి న్యూస్):** తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయంలో జరుగుచున్న వైయస్సార్సిపి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళీ కృష్ణం రాజు తాడేపల్లిగూడెం నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు మాజీ డిప్యూటీ సీఎం మాజీ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జి శ్రీ కొట్టు సత్యనారాయణ అధ్యక్షతన జరుగుతున్న విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ ముదునూరి ప్రసాద్ ప్రత్తిపాడు నియోజకవర్గ వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళీ కృష్ణం రాజు ఈ కార్యక్రమంలో జిల్లా వైస్సార్సీపీ పార్టీ ముఖ్య నాయకులు,అనుబంధ విభాగాల అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్స్, జడ్పీటీసీలు,ఎంపీపీలు,ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# బిస్కెట్ ప్యాకెట్ అలంకరణలో షిరిడి సాయిబాబా..







**జూలై 10 (అఖండ భూమి న్యూస్):** కోనసీమ జిల్లా ఆరాధ్య దైవం, కోరిన కోర్కెలు తీర్చే షిరిడి సాయిబాబా బిస్కెట్ ప్యాకెట్స్ అలంకరణలో భక్తులకు గురువారం దర్శనమిచ్చారు. ఐ. పోలవరం గ్రామంలో భక్తుడు మద్దిరెడ్డి మూర్తి ఆయన కుటుంబ సభ్యులు బిస్కెట్ ప్యాకెట్లతో అలంకరించి భక్తులకు ఆయనను సర్వాంగ సుందరంగా చూపించారు. ఆలయ ప్రధాన అర్చకుడు సుదర్శనం పవన్ కుమార్ షిరిడి సాయిబాబా వారికి వేకువజాము నుంచి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. గురువారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందనే నేపథ్యంలో బిస్కెట్ ప్యాకెట్లతో సాయిబాబా వారిని అలంకరించటంతో భక్తులు అధికసంఖ్యలో దర్శించేందుకు తరలివచ్చారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు సాయిబాబా వారిని దర్శించి, పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. చక్కని రీతిలో అలంకరించిన మద్దిరెడ్డి మూర్తి, కుటుంబ సభ్యులు బాబా వారికి విశిష్ట కుంకుమార్చన నిర్వహించారు. క్యూలో ఉన్న భక్తులకు మజ్జిగ, మంచినీటిని, చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు, పాలను అందించారు. ఈ సందర్భంగా బాబా వారిని అలంకరించిన మద్దిరెడ్డి మూర్తి మాట్లాడుతూ సుమారు 18 సంవత్సరాల నుంచి వివిధ రకాల వస్తువులతో బాబావారిని అలంకరించడం జరుగుతుందని, ఈ సంవత్సరమైతే బిస్కెట్ ప్యాకెట్లతో అలంకరించడం జరిగిందని దీనికి సుమారు 12 గంటల వరకు కష్టపడ్డామని మూడు వేలకు పైబడి బిస్కెట్లు ప్యాకెట్లతో బాబావారిని అలంకరించడం జరిగిందని.. ఇలా చేస్తూ ఉంటే నాకు ఎన్నో గొప్ప కార్యాలు ఆయన చేశారని.. ఒకానొక టైం లో తీవ్ర అనారోగ్య పాలైతే ఆయన నన్ను బాగు చేశారని మీడియా ముందు తెలిపారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

యర్రగొండపాలెం తహాశిల్దార్ డి మంజునాథరెడ్డి



**యర్రగొండపాలెం జూలై 10 (అఖండ భూమి న్యూస్):** విద్య అనేది సమాజ రూపాంతరానికి మూలాధారం అని తహాశిల్దార్ డి మంజునాథరెడ్డి అన్నారు. గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల ఆర్డీటీ ఆడిటోరియంలో పేరెంట్స్ మీట్ వేడుక ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన తహాశీల్దార్ డి మంజునాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థత క్రమశిక్షణ కలిగిన సమాజం అనేదే అభివృద్ధికి మార్గం అన్నారు. పిల్లలు క్రమశిక్షణతో పాటు నైతిక విలువలు అలవరుచుకోవాలని తెలిపారు. చదువుతో పాటు వారు మంచి పౌరులు కావాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసి ముందుకు సాగాలని వివరించారు. అలాగే తల్లిదండ్రులకు ఆయన సూచిస్తూ మీ పిల్లలు పాఠశాలకు వెళ్తున్నారనే మాటకే పరిమితం. కాకుండా, వారి చదువు పురోగతి, ప్రవర్తన, తరగతిలో ఉండే స్థితిగతులపై రోజూ పర్యవేక్షణ అవసరం అన్నారు. పిల్లల ఎదుగుదల కోసం పాఠశాల-తల్లిదండ్రులు మధ్య బలమైన సంబంధం అవసరం అని తెలిపారు. ఆనంతరం తల్లిదండ్రులకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. గెలపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ విష్ణు వర్ధన్, ఎంపిడివో బండారు శ్రీనివాసులు, ఎంఈవో ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయుడు భాసిం, ఎస్ఎంసి చైర్మన్ ఫరాన్ రసూల్ ఖాన్, టిడిపి నాయకులు చేకూరి సుబ్బారావు, పెరుమాళ్ల మలికార్జున, షేక్ మస్తాన్ వలి, చేదూరి గంగయ్య, కంచర్ల సత్యనారాయణ గౌడ్, యల్లయ్య, గోళ్ల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి కృషితోనే విద్యార్థులు అభివృద్ధి పథంలోకి వస్తారు - జిల్లా ఎస్పీ శ్రీ కంచి.శ్రీనివాస రావు ఐపిఎస్





**పల్నాడు ( ఎబి నెట్వర్క్ )జూలై 10 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులలో వికాసం మరియు మంచి భవిష్యత్తు దిశగా వారిని సక్రమ మార్గంలో నడిపించడంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ కంచి.శ్రీనివాస రావు, ఐపిఎస్., తెలిపారు. ఈరోజు లింగంగుంట్ల లోని శంకరభారతి ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఎస్పీ గారికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పుష్పగుచ్చాలు అందజేసి సాదర స్వాగతం పలికారు.

**ఎస్పీ మాట్లాడుతూ..**

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థుల విజయానికి మెరుగైన నైపుణ్యాలు ఎంతో అవసరం. మారుతున్న కాలానికి అనుగుణంగా చురుకుతనం, సున్నితత్వం, బాధ్యతాయుగంగా ఆలోచించే ధోరణి పెంపొందించుకోవాలని తెలిపారు. మార్కుల వెంట పరిగెడుతూ విద్యార్థులలో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. దీనినీ తగ్గించేందుకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కలిసికట్టుగా ముందడుగు వేయాలి. మాదకద్రవ్యాల వ్యసనాలు,సోషల్ మీడియా వ్యసనం నుండి వారిని దూరంగా ఉండడానికి బాధ్యతాయుతంగా తల్లిదండ్రులు వ్యవహరించాలి అని తెలిపారు. విద్యార్థుల యొక్క కదలికలపై తల్లిదండ్రులు నిరంతరం ఓ కంట కనిపెడుతూ వారు చేసే పనులపై దృష్టి కేంద్రీకరించాలి అని తెలిపారు. మీకు ఏ సమస్య ఉన్న మీ తల్లిదండ్రులతోనూ ఉపాధ్యాయులతో ధైర్యంగా తెలుపుకొని ఆ సమస్య నుంచి ఉపశమనం పొందాలి గాని దానినే తలుచుకుంటూ నిరుత్సాహపడకూడదు అని తెలిపారు. ఏదైనా సమస్య వస్తే దానిని ఎదురుగా నిలబడి పోరాడాలని, తల్లిదండ్రుల పేరు ప్రఖ్యాతలు పెంచే దిశగా అడుగులు వేయాలని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడా నైపుణ్యాలు పెంచుకొని శారీరక మరియు మానసిక, శారీరక దృఢత్వాన్ని అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు అవిశ్రాంతంగా కృషి చేయాలన్నారు. విద్యార్థులకు గుడ్ అండ్ బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, ఇతర రకాలైన నేరాల గురించి ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను గుర్తించి ఉన్నత లక్ష్యాలు సాధించేలా కృషి చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ %జీ.ఎ%. సంతోష్ గారు, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు గారు, నరసరావుపేట ఆర్డీవో గారు, శంకర భారతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అఖండ భూమి
శుక్రవారం 11-07-2025

# పరస్పర ఆరుకులతో నిత్యం పార్టీని రక్షించేందుకు కృషి చేస్తున్న నేతలు



**ఆలేరు జూలై 10 (అఖండ భూమి న్యూస్):** ఆలేరు నియోజకవర్గంలో గత పది సంవత్సరాలు రాజభోగాలు అనుభవించిన గులాబీ దళం గత 18 నెలలుగా అధికారానికి దూరమై సామాన్యులుగా బ్రతకడం జీర్ణించుకోలేక నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై రాజకీయ అజ్ఞానులు అవగాహన లేని రాజకీయ ఆరోపణలు చేస్తున్నారని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్కూరి సురేష్ గౌడ్, మండల అధ్యక్షులు బండపల్లి మహేందర్ లు అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత జడ్పిటిసి ఎన్నికలలో ఘోర పరాభవం చెందిన కల్లూరి రామచంద్రారెడ్డి దాదాపు 50 వేల పైచిలుకు మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఐలయ్య పై విమర్శలు చేసే స్థాయి కాదని సూచించారు. ఎమ్మెల్యే పై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాగా బిఆర్ఎస్ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ రాజపేట మండల కేంద్రంలో, జిల్లా నాయకులు కల్వకులను సతీష్ బట్ యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో వేరువేరుగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే తన గౌరవ వేతనాన్ని ప్రజాసేవకు వినియోగిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఐలయ్య నేటి వరకు ఆ గౌరవ వేతనాన్ని ఎ అవసరాల కోసం ఖర్చు చేశారు చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే 18 నెలల వేతనం ఖర్చు వివరాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చిపోయి మాట్లాడడం వారి అజ్ఞానానికి నిదర్శనమని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని గతంలో మీరు చెప్పిన మాటలను మరచిపోయారా అని ప్రశ్నించారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే హామీలను వివరించలేని కాంగ్రెస్ నాయకులు తమ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాగా మీరు రాజకీయ పార్టీలు పరస్పర ఆరోపణలు చేసుకుంటూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందేందుకే పరస్పర రాజకీయాలు చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నారు....

## ఆయిల్ ఫామ్ మొక్కలను నాటిన ప్రభుత్వ విప్....



**ఆలేరు జూలై 10 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొరంపాక గ్రామంలో గురువారం నాడు వన మహోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, పాలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ ఉద్యాన పట్టు పరిశ్రమ, తెలంగాణ రాష్ట్ర నూన గింజల ఉత్పత్తిదాల సహకార సమస్య లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఐలయ్య మాట్లాడుతూ రైతులు లాభసాటి వ్యవసాయం కోసం ఆయిల్ ఫాం సాగు చేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో రైతులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి, అమలు చేస్తున్నామని అన్నారు. ఐదు సంవత్సరాల తర్వాత ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం రైతులకు అందుతుందని చెప్పారు. సాంప్రదాయ పంటనే కాకుండా ఇతర పంటలను కూడా రైతులు పండించే విధంగా రైతాంగాన్ని ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. రైతులు రాజు చేసేందుకు ప్రజా ప్రభుత్వం ఇప్పటికే అనేక కోట్ల రూపాయలను ఖర్చు చేసి, భవిష్యత్తులో మరింత రైతాంగాన్ని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్మల్ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**ఆలేరు జూలై 10 (అఖండ భూమి న్యూస్):** గురు పౌర్ణమి యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా గల గురుదత్త ఆలయాలలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో గుతుదత్తా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు....

## ప్రభుత్వ బడుల్లో చదువుకునే పిల్లలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 10 (అఖండ భూమి న్యూస్):** బీసీ, ఎస్సీ, ఎస్టి, జేఏసీ, రాష్ట్ర కన్వీనర్ డా, విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా ఏవో కి వినతి పత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ, ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు ఏర్పాటు చేయాలని జేఏసీ ద్వారా కలెక్టర్ కి తెలియజేయడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సభ్యులు నీల నాగరాజు(ముదిరాజ్ ) జిల్ల బీసీ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 26,000 పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి, దానిలో 22 లక్షల పైన బడుగు బలహీనవర్గాల పేద విద్యార్థులు పాఠశాలలో చదువుచున్నారు, వారికి ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాలని , కామారెడ్డి జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ, ఆధ్వర్యంలో , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సభ్యులు నీల నాగరాజు (ముదిరాజ్) బీసీ సంఘం జిల్లాఅధ్యక్షులు . లక్ష్మణ్ ,బోలేశ్వర్,రాజు, గంగరాజు , రాజశేఖర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ బి ఆర్ ఎస్ కావాలంటున్న నాయకులు పార్టీలో చేరికలు మొదలుపెట్టిన ప్రశాంత్ రెడ్డి



**బాల్కొండ నియోజకవర్గం జూలై 10 (అఖండ భూమి న్యూస్):** బాల్కొండ %దీభూ% మండల పార్టీ మాజీ అధ్యక్షులు,బాల్కొండ %దీభూ% మాజీ %గ్రుజ% కంటెస్టెంట్ కట్టెల శ్రీనివాస్ గౌడ్ మరియు ఎక్కల దేవి సురేష్ తదితరులు మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో %దీ=ూ% పార్టీలో చేర్యారు వేల్పూర్ లోని ఎమ్మెల్యే నివాసంలో వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల... బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ప్రశాంత్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు బాల్కొండ నియోజకవర్గం లో జరిగిన పనులు ఏ నియోజకవర్గంలో జరగలేవని వాళ్ళు చెప్పారు ప్రశాంత్ రెడ్డి పార్టీ అధికారంలో లేకున్నా అభివృద్ధి పనులు చేపడుతున్నారని ప్రశాంత్ రెడ్డి ధైర్యం చేసే పార్టీలో చేరడం జరిగింది అభివృద్ధి కార్యక్రమాలకు చూసి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగిందని మమ్మల్ని ప్రశాంత్ రెడ్డి పెద్ద మనసుతో పార్టీలోకి ఆహ్వానించారని ఈరోజు సంతోషంగా భావిస్తున్నామని తెలిపారు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఏ పని అయినా కష్టమైన నేను ఉన్నానని కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో బాల్కొండ వేల్పూర్ భీమ్గల్ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రాణ సంకటంగా ఆర్డర్ మెస్ లు

-ఆర్డర్ మెస్ ల ఎదుట విచ్చలవిడిగా పార్కింగ్ లు..

-ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, స్థానికులు..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం మామిడిపల్లి చౌరస్తా ఏలేటి ఎంటర్ప్రైజెస్ ప్రక్కన గల్లీలో ప్రైవేట్ పాఠశాల ఉంది. పాఠశాల ప్రాంతంలో ఉన్న ఆర్డర్ మెస్ లు ప్రాణ సంకటంగా మారాయని, ప్రమాదాలు జరగక ముందే అధికారులు ఆర్డర్ మెస్ లను తొలగించాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు. ఆర్డర్ మెస్ ల వద్ద విచ్చలవిడిగా వాహనాల పార్కింగ్ లు చేయడంతో ప్రతినిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుందని దీంతో అటు విద్యార్థులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, ఆర్డర్ మెస్ కు వచ్చేవారు మద్యం తాగి ఉంటారని, దీంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని, అధికారులు స్పందించి రెండు ఆర్డర్ మెస్ లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## దోమకొండలో సమగ్ర వ్యాధి నిర్ధారణ శిబిరం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 10 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా.దోమకొండ. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దోమకొండలో గురువారం సమగ్ర వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. గ్రామంలోని పలు వీధులలో శిబిరాలు ఏర్పాటు చేసి వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిటీసి కౌన్సిలర్ మేక నాగరాజు, ఎస్ టి ఎస్ శ్యామ్ కుమార్, సూపర్వైజర్ ప్రేమలత, ఎంఎల్ హెచ్ పి జ్యోతి, వై ఆర్ జీ కేర్ డీఆర్పీ సుధాకర్, ఎం ఐ సి టి సి కౌన్సిలర్ అనిల్, ఎంపీహెచ్ఏలు సంజీవి, సునీత, సుధారాణి, డాటా ఎంట్రీ ఆపరేటర్ నవీన్, ఎల్ టీ జ్యోతి, లింకు వర్కర్ బాలకిషన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూలై-ఆగస్టు ప్రయాణ రద్దీ కోసం దక్షిణ మధ్య రైల్వే 33 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు...


[redacted]

दक्षिण मध्य रेलवे దక్షిణ మధ్య రైల్వే South Central Railway
प्रेस विज्ञप्ति పత్రికా ప్రకటన Press Release

PR No. 231 Dt: 7th July, 2025

33 Special Trains between various Destinations

In order to clear extra rush, South Central Railway to run 33 special trains between various destinations as detailed below:-

| Sl. | Tr. No. | From - To | Day | Dep | Arr (next day) | Date of Journey |
|---|---|---|---|---|---|---|
| 1 | 07079 | Secunderabad - Arsikere | Sun | 18.05 | 12.45 | 13.07.25 to 31.08.25 |
| 2 | 07080 | Arsikere - Secunderabad | Mon | 14.00 | 07.45 | 14.07.25 to 01.09.25 |
| 3 | 07069 | Hyderabad – Arsikere | Tue | 19.20 | 12.45 | 08.07.25 to 26.08.25 |
| 4 | 07070 | Arsikere – Hyderabad | Wed | 14.00 | 07.50 | 09.07.25 to 27.08.25 |
| 5 | 07676 | Kacheguda – Tirupati | Tue | 23.30 | 12.30 | 08.07.25 |

Train No. 07079/07080 Secunderabad – Arsikere – Secunderabad Special Trains (16 services):

These special trains will stop at Begumpet, Lingampalli, Vikarabad, Tandur, Yadgir, Krishna, Raichur, Mantralayam Rd, Guntakal, Gooty, Anantapur, Dharmavaram, Hindupur, Yelahanka and Tumkuru stations in both the directions. These special trains will consist of 2AC, 3AC, Sleeper and General Second Class Coaches.

Train No. 07069/07070 Hyderabad – Arsikere – Hyderabad Special Trains (16 services):

These special trains will stop at Secunderabad, Kacheguda, Umdanagar, Shadnagar, Jadcherla, Mahbubnagar, Wanaparthi Rd, Gadwal, Kurnool City, Dhone, Anantapur, Dharmavaram, Hindupur, Yelahanka and Tumkuru stations in both the directions. These special trains will consist of 2AC, 3AC, Sleeper and General Second Class Coaches.

Train No. 07676 Kacheguda – Tirupati Special Train (01 service):

This special train will stop at Jadcherla, Mahbubnagar, Gadwal, Kurnool City, Dhone, Gooty, Tadipatri, Yerraguntla, Kadapa, Razampet and Renigunta stations. This special train will consist of all 3AC Coaches. No bedroll will be supplied for this train.

(A. Sridhar)
Chief Public Relations Office
South Central Railway

[redacted]
Message copied

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 10 (అఖండ భూమి న్యూస్):** జూలై-ఆగస్టు 2025 కాలంలో పెరిగిన ప్రయాణీకుల డిమాండ్కు ప్రతిస్పందనగా, దక్షిణ మధ్య రైల్వే కీలక మార్గాల్లో 33 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. వీటిలో ఆదివారాలు , సోమవారాల్లో నడిచే సికింద్రాబాద్ , అర్సికెరె (రైలు నం. 07079/07080) మధ్య వారపు సర్వీసులు , మంగళవారాలు , బుధవారాల్లో హైదరాబాద్ అర్సికెరె (రైలు నం. 07069/07070) మధ్య వారపు సర్వీసులు ఉన్నాయి.ఈ రైళ్లు జూలై 8 నుండి సెప్టెంబర్ 1 వరకు నడుస్తాయి, గుంతకల్, ధోన్, అనంతపురం, ధర్మవరం, హిందూపూర్ యలహంక వంటి ప్రధాన స్టేషన్లలో ఆగుతాయి. కోచ్లలో 2 ఏసి, 3 ఏసి స్లీపర్ జనరల్ సెకండ్ క్లాస్ ఉంటాయి. అదనంగా, జూలై 8న కాచిగూడ నుండి తిరుపతికి ఒక ప్రత్యేక సర్వీసు (రైలు నంబర్ 07676) నడుస్తుంది, ఇందులో బెడ్రోల్ సేవలు లేకుండా పూర్తిగా 3%ూజ% కోచ్లు ఉంటాయి. ఈ చర్య కాలానుగుణ ప్రయాణ డిమాండ్ను నిర్వహించడం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కర్ణాటక అంతటా సున్నితమైన కనెక్టివిటీని నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకులకు తదనుగుణంగా ప్రయాణానాలు నిర్వహించడం జరుగుతుంది.

## బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డులలో మున్సిపల్ అధికారులు బ్లీచింగ్, క్లోరినేషన్ చేయించాలి

బెల్లంపల్లి పట్టణంలోని ప్రజలను మున్సిపల్ అధికారులు రోగాల బారి నుండి కాపాడాలి

ఎం సిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పశులేటి వెంకటేష్ డిమాండ్




**బెల్లంపల్లి జూలై 10 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోగురువారం ఎంసీపీఐయు పార్టీ కార్యాలయంలో ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ వర్షాలు పడుతున్న క్రమంలో బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ పరిధిలో ఉన్న 34 వార్డులలో బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్, దోమలు రాకుండా 34 వార్డులలో దోమల ఫాగింగ్ చేపించాలని, అదేవిధంగా మోరీలు తీపించాలని బెల్లంపల్లి పట్టణంలో తినుబండారాల బండ్లు ఎక్కడపడితే అక్కడ వెలిశాయని తినుబండారాల బండ్ల మీద ఎలాంటి దోమతెరలు లేకుండా ఇష్టం వచ్చినట్లు అమ్ముతున్నారని తినుబండారాలను అమ్మే బండ్లను పరిశీలించి తినుబండారాలను అమ్మే వారిపై చర్య తీసుకోవాలని బెల్లంపల్లి పట్టణంలోనీ మున్సిపాలిటీలో ఫుడ్ ఇన్స్పెక్టర్ లేకపోవడం అనేది చాలా వింతగా ఉందని ఫుడ్ ఇన్స్పెక్టర్ లేక ఇష్టానుసారంగా కల్తీ నూనెలతో తినుబండారాలను తయారు చేస్తున్నారని దానివలన ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని బెల్లంపల్లి ప్రజలను దృష్టిలో పెట్టుకొని బెల్లంపల్లిలోని 34 వార్డులలో బ్లీచింగ్ క్లోరినేషన్,దోమల ఫాగింగ్ చేపిస్తూ, అదేవిధంగా,బండ్ల పై కల్తీ పదార్థాలతో తినుబండారాలు తయారు చేస్తున్న వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డీ డబ్ల్యూ జిల్లా మహిళా కార్యదర్శి దుర్గం లక్ష్మీ పాల్గొన్నారు...

## భీంగల్ మండలంలోని పలు గ్రామాల్లో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి



**బాల్కొండ నియోజకవర్గం జూలై 10 (అఖండ భూమి న్యూస్):** భీమ్గల్ మండలం బడ భీంగల్ మెండోరా జాగరియాల్ , భీంగల్ బి జాగరియాల గ్రామంలోని. పెద్దల గంగారం. కుమారుడు పెద్దల రాజేందర్. మరణించినాడు కనుక వారి కుటుంబాన్ని.ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి. పరామర్శించడం జరిగినది.ఇందులోనే కార్యకర్తలు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆలూరి గంగాధర్.పసల రాజమల్లు.ఓ మై రాజేశ్వర్. గడల ప్రసాద్.గడల రవి. కిషన్. బడా భీంగల్ గ్రామంలో సతీష్ వాళ్ళ నానమ్మ చనిపోగా వేముల ప్రశాంత్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు బడా భీంగల్ కి చెందిన సుమన్ వాళ్ళ అమ్మ చనిపోయారని తెలిసి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు మహేందర్ దేవేందర్ వాళ్ళ నాన్న చనిపోవడం వల్ల ఆ కుటుంబాన్ని పరామర్శించారు ప్రేమ్చంద్ వాళ్ళ నాన్న చనిపోవడం వలన ఆ కుటుంబాన్ని పరామర్శించారు భీంగల్ మండల్ మెండోరా గ్రామంలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వెళ్లి చనిపోయిన వాళ్ళ కుటుంబాలకు పరామర్శించారు ఈ కార్యక్రమంలో భీంగల్ బడా భీంగల్ మెండోరా ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు మృతి.. అబార్షన్ చేయించుకున్న కోడలు



**రంగారెడ్డి జూలై 10 (అఖండ భూమి న్యూస్):** ఓ వ్యక్తి కరెంట్?షాక్?తో చనిపోయాడు.ఇంకా దశదిన కర్మ కూడా పూర్తి కాలేదు.. అతని భార్య గర్భిణి.. కవలలని డాక్టర్లు నిర్ధారించారు.భర్త లేకుండా పిల్లల పోషణ ఎలా అనుకుందో ఏమో ఓ ప్రైవేట్?హాస్పిటల్?కు వెళ్లి, అబార్షన్? చేయించుకుంది. బాధిత కుటుంబసభ్యులు ఆ దవాఖాన ఎదుట ఆందోళన చేపట్టారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలం కొత్తపల్లికి చెందిన నందినికి ఏడాది కింద పరిగి మండలం కాలాపూర్ తాండాకు చెందిన విస్లావత్ హనుమంతుతో వివాహం జరిగింది.నెల క్రితం ఆమె గర్భం దాల్చడంతో దంపతులిద్దరూ పరిగిలోని విజేత హాస్పిటల్?కు వెళ్లారు. వైద్య పరీక్షల్లో గర్భంలో కవలలున్నారని నిర్ధారించారు. దీంతో దంపతులు సంతోషంగా ఇంటికి వెళ్లారు. తర్వాత హనుమంతు టిప్పర్ నడుపుతూ కరెంట్? షాక్ కు గురై, చికిత్స పొందుతూ వారం క్రితం మృతి చెందాడు. మంగళవారం నందిని తన తల్లితో కలిసి విజేత హాస్పిటల్?కు వెళ్లి, అబార్షన్ చేయించుకుంది. విషయం తెలుసుకున్న హనుమంతు కుటుంబసభ్యులు బుధవారం ఆ దవాఖాన ఎదుట ఆందోళనకు దిగారు. అబార్షన్?ఎందుకు చేశారంటూ డాక్టర్లతో గొడవపడ్డారు.పోలీసులు వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేసినా వినిపించుకోలేదు. వైద్యులు కారులో అక్కడినుంచి వెళ్లిపోతుంటే దాడికి యత్నించారు. హనుమంతు తండ్రికి అతనొక్కడే సంతానం. హనుమంతు భార్య అబార్షన్ చేయించుకోవడంతో తమకు వారసుడు లేకుండా పోయాడని కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. చట్టవిరుద్ధంగా అబార్షన్ చేసిన డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్?చేశారు.

## నాయి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**రంగారెడ్డి జూలై 10 (అఖండ భూమి న్యూస్):** నాయి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం జరిగింది, సంగం అధ్యక్షులుగా ముత్యాల సాయిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ కార్యవర్గ సమావేశానికి ఎంబీసీ రాష్ట్ర చైర్మన్ జరిపేటి జైపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం నాయకులకు ఆయన అభినందనలు తెలిపారు

## మహిళా సంఘాలకు అవగాహన సదస్సు చేపట్టిన ఐకెపి



**బాల్కొండ నియోజకవర్గం జూలై 10 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండలం లోని పిప్రీ గ్రామ సంఘం ఆధ్వర్యంలో గుప్పెడు పప్పును సేర్ప్ సీఈవో ఆదేశాల మేరకు నిరుపేద మహిళా కుటుంబాలకు అధ్యక్షురాలు లక్ష్మి పంపిణీ చేయడం అయినది. గురువారం గ్రామ సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఇందిరా మహిళల శక్తి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం జరిగింది సిసి గడాల రఘుపతి మాట్లాడుతూ,సంఘంలో లేని నిరుపేద మహిళలు సంఘంలో చేర్చాలని అన్నారు అలాగే 15 సంవత్సరాల నిండిన మహిళలని కూడా సంఘంగా ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు అలాగే 60 సంవత్సరాలు నిండిన మహిళల చేత కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు అలాగే వికలాంగుల సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. కొత్తగా తయారు చేసిన సంఘాలకు ప్రభుత్వం రివాల్వింగ్ ఫండ్ ఇస్తుంది అని అన్నారు. నిరుపేద మహిళా కుటుంబాలకు సేర్ప్ మేడం ఆదేశానుసారం గుప్పెడు పప్పు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది రెండు కుటుంబాలకు గుప్పెడు పప్పును అందజేయడం జరిగింది. ప్రతి పనిలోనే మహిళలు ముందుండాలని అని అన్నారు సేర్ప్ ద్వారా నిర్వహించే ప్రతి కార్యక్రమంలో మహిళలు ముందుండాలని అన్నారు అలాగే ప్రభుత్వం మహిళలని కోటీశ్వరులు చేయాలనాదే ప్రధాన లక్ష్యం... ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు , కార్యదర్శి వివో ఏలు నిరోష విశాల గ్రామ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు....

## ప్రపంచ మనుగడ జనాభా పైనే ఆధారపడి ఉంటుంది

కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 10 (అఖండ భూమి న్యూస్):** నేడు ప్రపంచ జనాభా దినోత్స వం,మెరుగైన జనాభా దేశాభి వృద్ధి లో కీలకం ప్రపంచ జనా భా దినోత్సవం ప్రతి సంత్సరం జూలై 11 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగానిర్వహిస్తారు. దీనిముఖ్య ఉద్దేశ్యం పెరుగుతున్న జనాభా వల్ల కలుగుఅనార్థాల నునియంత్రించేందుకు,జాగృతం చేసేందుకు నిర్వహించడం జరుగుతుంది.ఈ దినోత్సవం 1989 నుంచి ఐక్య రాజ్యసమి తి జనాభా నిధి నిర్వహిస్తుంది. అధిక జనాభా వనరులపైప్రభా వం చూపితుంది. కుటుంబ నియంత్రణ పై దృష్టి సారించ డం,ప్రజల్లో చైతన్యం కల్పించ డం ఇక్కడ భారత్ లాంటి దేశాల్లో కొన్ని మతస్తులు జనా భా నియంత్రణను వ్యతిరేకిస్తు న్నారు.కొన్ని మతాల వారు మన జనాభా పెరుగాక పోతే అస్తిత్వం ప్రమాదంలో పడవ చ్చు సామాజిక మాధ్యమాలు ద్వారా ప్రచారం నిర్వహిస్తు న్నారు. అధిక జనాభా వల్ల వనరులు, ప్రకృతి సంపద అధికంగా వినియోగం అయ్యి కొరత ఏర్పడే ప్రమాదం కూడా ఉంది. ప్రభుత్వాలు సంస్థలు విధానాలు, గణాంకాలు మొద లు అగునవి జనాభా ప్రాతిపది కన నిర్వహిస్తాయి.ప్రపంచ జనాభా దినోత్సవం ద్వారా మానవ అభివృద్ధి వనరుల వినియోగం,సమాజం లో సమతుల్యత వంటి అంశాలపై దృష్టికేంద్రీకరిస్తుంది.ఒకబాధ్యతాయుతమైన సమాజం కోసం మనమందరం సహకరించాలి. 1987 లో ప్రపంచ జనాభా 5 బిలియన్ల జనాభా దాటినా సందర్భంగా 5బిలియన్ డే జరపడం జరిగింది. నేడు 2022 నవంబర్ వరకు 800 కోట్లకు చేరింది.ప్రస్తుతం 820 కోట్లు 2030 నాటికి 900 కోట్ల కుచేరేఅవకాశంఉంది.భారతదేశం జనాభా 146 కోట్లు జనవ రి1,2025 చేరింది,తెలంగాణ జనాభా 3కోట్ల 85 లక్షలు మన భవిష్యత్తుసమర్థవంతమైన జనాభా నియంత్రణ సమగ్ర అభివృద్ధి కి మార్గం.

## నిర్ణీత గడువులోపు రోడ్డు పూర్తి చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

సిపిఎం నాయకుల హెచ్చరిక...



**జనగామ జూలై 10 (అఖండ భూమి న్యూస్):** జనగామ జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్కు నుండి స్మశాన వాటిక మీదుగా వరంగల్ హైదరాబాద్ వరకు నాలుగు సంవత్సరాల క్రితం మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆగమేఘాల మీద, హడావిడి చేస్తూ 60 ఫీట్ల రోడ్డు వేస్తున్నామని చుట్టుపక్కల ప్రజల ఇండ్లు, పాఠశాల, ఫంక్షన్ హాల్ లను పూల కొట్టించి రోడ్డు వెడల్ కోసం స్థలం ఇవ్వాలని, బలవంతం చేస్తే ప్రజల త్యాగం చేసి తమ ఇళ్ల స్థలాలను ఇచ్చారని సిపిఎం జిల్లా నాయకులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ లు అన్నారు. గురువారం నాడు నెహ్రూ పార్క్ ఏరియా శాఖ ఆధ్వర్యంలో నెహ్రూ పార్క్ సెంట్ ఫాల్స్ పాఠశాల, కురుమవాడ తదితర ప్రాంతాలలో సిపిఎం పార్టీ సమస్యల అధ్యయన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేకమంది ప్రజల ప్లాట్లను బలవంతంగా లాక్కొని రోడ్డు అనుమతి పొంది, కంకర పౌడరు పోసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్ తో పనులు పూర్తి చేయించే విషయంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహించడం అత్యంత దారుణం అని అన్నారు. మున్సిపల్ అధికారులకు కనీస మానవత్వం కూడా లేకుండా పోయిందని ఆరోపించారు. గత నాలుగు సంవత్సరాలుగా 60 ఫీట్ల రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండిపోయి ఆ ప్రాంతం నుండి ప్రయాణం చేసే ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు శ్వాస కోసం, కంటి సమస్యలతో పాటు సమీప నివాసాల ప్రజలు, వ్యాపార సముదాయాల కేంద్రాలు, పాఠశాలల విద్యార్థులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్న విషయం తెలిసిన మున్సిపల్ అధికారులు కనీస మానవత్వంతో ఆలోచించకుండా ఉండడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. మున్సిపల్ అధికారుల పనితీరు, అలసత్వాన్ని సర్వే యాత్ర బృందానికి స్థానిక ప్రజలు వివరిస్తూ తమ ఆవేదనను వ్యక్తపరిచారు. సర్వే బృందం వెంటనే ఆందోళన కార్యక్రమం నిర్వహించి, వెంటనే రోడ్డు పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని 15 రోజులలో రోడ్డు పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోకుంటే, మరిన్ని ఉద్యమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. స్థానిక సమస్యలపై నేడు మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక శాఖ కార్యదర్శి మంగ బీరయ్య, నాయకులు కర్రె రాములు, శంకర్, కాయల్ కార్ శివాజీ, కే సత్య రాంజీ, కర్రె బీరయ్య, శివరాత్రి సమ్మయ్య, సుధాకర్, కర్రె మహేందర్, సత్యనారాయణ, జన్ను గట్టయ్య, గాజుల నాగరాజు, బంద్రు సత్తయ్య, యంద్రా మహదేవ్, ఎగ్గె మల్లేష్ కోయల్ కార్ నాగరాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు....

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

శుక్రవారం 11-07-2025

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహణ


















## పాఠశాలల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
## విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలి
## జీవితంలో స్థిరపడి తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలి
## జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

**కర్నూలు రూరల్ జూలై 10 (అఖండ భూమి న్యూస్):** తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం వెల్దుర్తి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా విద్యా శాఖా మంత్రి పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ పై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.. విద్యార్థులకు యూనిఫామ్స్, కిట్స్, పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు తదితర అంశాలతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.అలాగే విద్యార్థుల ప్రయోజనం కోసం ప్రతి ఏడాది మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు.. తల్లిదండ్రులు మీ కోసం ఎంతో కష్టపడుతున్నారని, ఆ కష్టాన్ని గుర్తుంచుకుని, బాగా చదివి, మంచి ఉద్యోగాన్ని సంపాదించుకుని వారికి ఆసరా గా నిలవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.. పదవ తరగతి మొదటి మెట్టు అని, ఇందులో మంచి మార్కులు సాధించి, అదే ప్రేరణతో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలలో మంచి ప్రవర్తనతో మెలగాలని, బాగా చదువుకోవాలని, తనకంటూ ఒక ప్రత్యేకతను కలిగి ఉండాలని, ఇవన్నీ ఆచరిస్తే విలువ, గౌరవం పెరుగుతుందని హితవు పలికారు. పక్క వారితో పోల్చుకుని, తాను బాగా చదవలేమని న్యూనతా భావంతో ఉండొద్దని, కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని కలెక్టర్ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు... కనీస నైపుణ్యాలను సాధించడం పై దృష్టి పెట్టాలని, చదువుతో పాటు ఆటల్లో కూడా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు.. తామంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వాళ్ళమే అని, తాను కూడా రెసిడెన్షియల్ స్కూల్ లో చదివానని కలెక్టర్ గుర్తు చేశారు..ఈ స్కూల్ లో ఉపాధ్యాయులు చదువుతో పాటు పిల్లలకు హ్యాండ్ రైటింగ్, గణితం తదితర అంశాల్లో ప్రత్యేక శ్రద్ధతో బోధిస్తున్నారని కలెక్టర్ అభినందించారు..ఉపాధ్యాయుల బోధనతో, ఉన్నత స్థానాలకు చేరుకున్న వారిని స్ఫూర్తిగా పెట్టుకుని, పోటీ తత్వాన్ని పెంచుకుని, తమలో ఉన్న ప్రతిభను వెలికితీయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.. పాఠశాలలో ఉన్న సమస్యలను ఒక నెల లోపు పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలిస్తూ ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?ఈరోజు ఎంతమంది హాజరు అయ్యారు?ఎన్ని సెక్షన్ లు ఉన్నాయి? ఎంతమంది క్లాస్ టీచర్లు ఉన్నారు అని పరిశీలించారు. పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థులందరూ వంద శాతం ఉత్తీర్ణత ఖచ్చితంగా సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ ను ఆదేశించారు.. ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో నిర్వహిస్తున్న సమావేశంలో కూర్చుని పరిశీలించారు. ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నందున , బీసీ సంక్షేమ గృహం సరిపోవడం లేదని అదనంగా మరో బీసీ సంక్షేమ వసతి గృహం కావాలని, నీటి సమస్యను పరిష్కరించాలని హెడ్ మాస్టర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం వంట గదిని పరిశీలిస్తూ కోడి గుడ్లు నాణ్యతగా ఉన్నాయా, భోజనం మంచిగా పెడుతున్నారా అని వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు... 6 వ తరగతి చదువుతున్న మానస అనే అమ్మాయి 2 రోజుల క్రితం కొత్తగా హాస్టల్ జాయిన్ అయ్యాయని ఏడుస్తుంటే కలెక్టర్ ఆ అమ్మాయిని ఓదార్చి, చాక్లెట్ ఇచ్చి, బాగా చదువుకోవాలని, తల్లితండ్రులను బాగా చూసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు గ్రీన్ పాస్పోర్ట్ తో పాటు కలెక్టర్ మొక్కలను అందచేశారు.. మొక్కలను వారి తల్లి పేరు మీద వారి ఇళ్ళలో నాటుకోవాలని, ఆ మొక్కల అభివృద్ధి గురించి పాస్పోర్ట్ లో రికార్డు చేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.. పక్కనే భోజనం చేస్తున్న విద్యార్థిని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకోవాలని సూచించారు.. పూర్వపు విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డులు కైవసం చేసుకున్న మేఘన, లావణ్య, తనిష్క 10 వ తరగతిలో ఏ విధంగా మార్కులు సాధించాలని, మోటివేషన్ స్పీచ్ ఇచ్చారు.. పోలీస్ అధికారులు గంజాయి, డ్రగ్స్ వాడకం, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు...

**విద్యార్థుల తల్లిదండ్రులు మ్యూజికల్ చైర్స్,కబడ్డీ తదితర ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు..**

సమావేశంలో డీఈవో శామ్యూల్ పాల్, వెల్దుర్తి తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, హెడ్ మాస్టర్ చంద్రావతి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాజేష్, జడ్పీటిసి సుంకన్న, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ అవగాహన, అనాలోచిత విధానాలతోనే తెలంగాణ వెనుకబాటుతనానికి కారణం

## భువనగిరి ఎంపీ చామల ఆరోపణ....



**భువనగిరి జూలై 10 (అఖండ భూమి న్యూస్):** గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన కేసీఆర్ తన అనాలోచిత, అవగాహన లేని రాజకీయంతో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో వెనుకబాటులోనికి గురిచేసారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ సమావేశంలో ఆయన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగెళ్లపల్లి రవికుమార్ కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూనిధులు బడ్జెట్ తో అధికారం చేపట్టిన ఆయన ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి తెలంగాణ వెనుకబాటుతనానికి కారణం అయ్యారని ఆరోపించారు. తెచ్చిన అప్పుడు సక్రమంగావినియోగించి ఉంటే రాష్ట్రం ఎప్పుడో అభివృద్ధి చెందేదని అన్నారు. ఆంధ్ర, తెలంగాణ సెంటిమెంటరీ మళ్లీ తెరమీదకు తెచ్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ పుట్రలను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత ప్రభుత్వం ఉద్యోగ నియమకాల నోటిఫికేషన్ కే పరిమితమైందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారం చేపట్టిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. హరీష్ రావు, కేటీఆర్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటును రగిలించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి వారి కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బనకచర్ల బంకును ప్రజా ప్రభుత్వం పై రుద్దేందుకు చేసిన ప్రయత్నాలు భరించకపోవడంతో వారు దొంగదారిని ఎంచుకున్నారని ఆరోపించారు. ఆరు నూరైనా బడకచర్ల ప్రాజెక్టును పూర్తి కానివ్వమని అన్నారు. కేటీఆర్ నువ్వు సాధారణ ఎమ్మెల్యే వి అన్న విషయాన్ని మరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శించే నైతిక హక్కు ఎక్కడిదని నిలదీశారు. కెసిఆర్ తో చర్చకు రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ మొదటి అపెక్స్ కమిటీ లోనే తెలంగాణకు రావలసిన నీళ్లపై పోరాడి ఉంటే నేడు ఈ సమస్య వచ్చి ఉండేది కాదని చెప్పారు. కృష్ణ జలాలలో తెలంగాణకు రావలసిన 299 టీఎంసీలను 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఎప్పుడు వాడుకోలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంవత్సరం 28 టీఎంసీలను వాడుకున్నామని తెలిపారు. కృష్ణ జలాల నదిపై కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రాజెక్టులు ప్రారంభించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కమిషన్ రావని గోదావరిపై కాళేశ్వరం కట్టడానికి కేసీఆర్ ప్రభుత్వం పూనుకున్నదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వలన ఉత్తర తెలంగాణకు తప్ప దక్షిణ తెలంగాణకు లాభం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో సగం పూర్తయిన ఎస్ఎల్బీసీ, రంగారెడ్డి తన్నెల్స్ 6000 కోట్ల రూపాయల ఖర్చు చేస్తే లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని తెలిపారు. కేటీఆర్ స్థాయి మరిచి ముఖ్యమంత్రిపై నిరంతరం ఆరోపణలు చేస్తే ప్రజలు క్షమించాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రితో చర్చించే స్థాయి ప్రతిపక్ష నాయకులు అయినా కేసీఆర్ కు మాత్రమే ఉందని, కేటీఆర్ కు లేదు అని మరోసారి స్పష్టం చేశారు. నీకు దమ్ముంటే కేసీఆర్ దగ్గర నుండి ప్రతిపక్ష హోదా తీసుకొని సవాల్ విసరాలని సూచించారు. కెసిఆర్ రెండు లక్షల కోట్లు ఖర్చు చేసి గోదావరి జరాలు 948 టీఎంసీలు కాపాడుకోలేని పాలన కొనసాగించాలని ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వ అసమర్ధ విధానాల వల్లే తెలంగాణ రాష్ట్రానికి నీరు రాకుండా పోయిందని మండిపడ్డారు....

# సీనియర్ ఫోటోగ్రాఫర్ ను సన్మానించిన ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు




**ఆలేరు జూలై 10. జూలై 10 (అఖండ భూమి న్యూస్):** గురు పౌర్ణమి దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ ఆకుబత్తిని ప్రభాకర్ ను ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ యూనియన్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఫోటోగ్రాఫర్ వృత్తిలో ఉంటూ అనేక మందికి ఆదర్శంగా నిలిచిన ప్రభాకర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఫోటో రంగంలో ఓనమాలు నేర్పిన గురువులు తునికి రోశయ్య, తాల్క రాములను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రాయపురం నరసింహులు, ఉపాధ్యక్షులు గుండు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి కోలా నరేష్ కుమార్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు కూల లింగం, సీసా రాజేష్, రాయపురం శేఖర్, గంజి వెంకటేష్, వట్టిపల్లి శివ, రాయపురం భాస్కర్, వెంగల్ దాస్ శ్రీకాంత్, చింతల ఉదయ్, కళ్లెం తిరుమలేష్, ఈశ్వర్, వినయ్, ప్రవీణ్, ఉదయ్, అశోక్, నారా భరత్, తదితరులు పాల్గొన్నారు....

# జిల్లాలో అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ జి రాజకుమారి








**నంద్యాల ప్రతినిధి జూలై 10 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లాలో అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, అక్షరాంధ్ర ఉల్లాస్-2, కార్యక్రమంపై జిల్లాస్థాయి అధికారులతో కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ...నంద్యాల జిల్లాలో అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా 1,00,586 మంది నిరక్షరాశులను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని టార్గెట్ ఇవ్వడం జరిగిందని ఈ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు జిల్లాలోని లైన్ డిపార్ట్మెంట్ సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. ఆగస్టు 7, ఏడవ తేదీన జిల్లాలో అక్షరాస్యత కేంద్రాలు ప్రారంభించి మార్చి చివరినాటికి విజయవంతంగా జిల్లాకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. వయోజన విద్యాశాఖ తరఫున నిరక్షరాశులు అందరికీ టెస్ట్ బుక్స్, వర్క్ షీట్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున జిల్లాలోని అధికారులందరూ సమన్వయంతో పనిచేసి అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, ఐసిడిఎస్ పిడి లీలావతి, డీఈవో నంద్యాల జిల్లా వయోజన విద్య ఉపసంచాలకులు కె చంద్రశేఖర్ రెడ్డి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ మోడల్ ఆఫీసర్, తదితరు అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయాలి

## కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ యస్.రవీంద్ర బాబు











**కర్నూలు కార్పొరేషన్ జూలై 10 (అఖండ భూమి న్యూస్):** ఎన్నికల్లో బీఎల్వోలు ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయాలని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెండోరోజు బీఎల్వోల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు ...







**కర్నూలు క్రైమ్ జూలై 10 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసు అధికారులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూలు డీస్పీ జె. బాబు ప్రసాద్ 3 పోలీసు బృందాలతో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను గురువారం తనిఖీ చేయించారు. కర్నూలు పట్టణంలోని రవీంద్ర భారతి జూనియర్ కళాశాల-క్రిష్ణానగర్ , కేశవ రెడ్డి స్కూల్, గుడ్ షప్పర్డ్ స్కూల్, తదితర స్కూళ్ళు , కళాశాల పరిసర ప్రాంతాలలో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను పోలీసు అధికారులు తనిఖీ చేశారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థిని , విద్యార్దులకు అవగాహన చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా యాంటీ ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో , విద్యార్థినులపై జరిగే అసభ్య ప్రవర్తనలను పూర్తిగా నియంత్రించాలనే సంకల్పంతో వివిధ పాఠశాలలు, కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్ ను అరికట్టడం కోసం ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా 36 ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈవ్ టీజింగ్ ను అరికట్టేందుకు ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలను కూడా వినియోగిస్తున్నారు. ఇప్పటివరకు ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారి పై నిఘా ఉంచి 17,467 మందిని జిల్లాలోని ఆయా పోలీసుస్టేషన్ల పరిధిలలోని విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు ఆకతాయిలకు కౌన్సిలింగ్ చేశారు.

# రిలీవ్ చేయడం లేదని మనస్థాపానికి గురై ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం

## -ఆర్టీసీ నిజామాబాద్-2 డిపోకు చెందిన షేక్ ఇమామ్ సాహెబ్..
## -ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాహెబ్..
## -బస్టాండ్ ఆవరణలో కలకలం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ ఆర్టీసీ-2 డిపోకు చెందిన షేక్ ఇమామ్ సాహెబ్ ఖమ్మం డిపోకు బదిలీ అయిన ఆర్టీసీ అధికారులు రిలీవ్ చేయడం లేదని మనస్థాపానికి గురై గురువారం ఆర్మూర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఎలుకల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. పూర్తి వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా సత్తుపల్లి గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ సాహెబ్ ఖమ్మంలో ఆర్టీసీ డ్రైవర్ గా చేస్తుండేవాడు. మూడు సంవత్సరాల క్రితం ఆర్టీసీ ఈ డి ఖమ్మం జిల్లా నుండి ఆరు నెలల కోసమని నిజామాబాద్ జిల్లాకు బదిలీపై పంపారు. నిజామాబాద్-2 డిపోలో ఆర్టీసీ డ్రైవర్ గా ఆరు నెలలుగా పని చేస్తున్నాడు. ఆరు నెలలైనా సొంత జిల్లా ఖమ్మం కు బదిలీ చేయాలని అధికారులకు విన్నవించిన రిలీవ్ చేయలేదు. గత మూడు సంవత్సరాలుగా నిజామాబాద్-2 డిపోలో డ్రైవర్ గా చేస్తూనే ఉన్నాడు. కొన్ని రోజుల క్రితం ఇమామ్ సాహెబ్ కు ఖమ్మం కు బదిలీ అయింది. రిలీవ్ చేయాలని ఆర్టీసీ అధికారులకు అనేకసార్లు ప్రాధేయపడిన రిలీవ్ చేయలేదు. భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులను వదిలి నిజామాబాదులో మూడేళ్లుగా పనిచేస్తూ ఇబ్బంది పడుతున్నాడు. గురువారం నిజామాబాద్ నుండి నిర్మల్ కు డ్యూటీ చేస్తూ మధ్యలో ఆర్మూర్ బస్టాండ్ లో బస్సును ప్లాట్ ఫామ్ పై ఉంచాడు. బదిలీ అయిన ఆర్టీసీ అధికారులు రిలీవ్ చేయడం లేదని ఆర్మూర్ బస్టాండ్ ఆవరణలో మనస్థాపానికి గురై 8 ప్యాకెట్ల ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి యత్నించాడు. ఎలుకల మందు పడిపోవడంతో ఇది గమనించిన ఆర్టీసీ కార్మికులు చికిత్స కోసం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.